# 2010

డిసెంబరు'09

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక



## నీ దేవుడైన యెహోవా ... నీకు మేలగునట్లు నిన్ను వర్ధిల్లజేయును.

ద్వితీయో 30:9,10



ఆచార్య ఐజాక్, శ్రీమతి వరలక్ష్మి మూర్తిగారు
(ఆచార్య గారి 80వ పుట్టిన రోజు సందర్భంగా)

ప్రార్థించండి! సహకరించండి! దీవించబడండి!

## సేవియర్స్ హార్ట్‌బీట్ పరిచర్యలు

★ శాంతి, సువార్త మహోత్సవాలు ★ పాస్టర్లు, నాయకుల సదస్సులు
★ ప్రార్థన మందిరాల నిర్మాణాలు
★ బెథెల్ చిల్డ్రన్ హోమ్ (అనాథ,పేద పిల్లల ఆశ్రయం)
★ పేద, వృద్ధ విధవరాండ్రకు సహాయ కార్యక్రమాలు
★ స్పందన మాసపత్రిక, ప్రచురణలు



డా॥ దేవసహాయం, శ్రీమతి వైదేహి
జోయల్, పేతురు

RNI No. 32106/76

**JANUARY**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

**FEBRUARY**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | | | | | | |

**MARCH**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |

**APRIL**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | |

**MAY**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

**JUNE**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | | | |

**JULY**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

**AUGUST**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

Regd. No. VJ/057/2009-11

**SEPTEMBER**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |

**OCTOBER**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

**NOVEMBER**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | | | | |

**DECEMBER**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

స్పందన, ESI హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ-520 004, ఫోన్: (0866) 245 6547, సెల్: 9490 11 33 00

డిసెంబరు'09
స్పందన
ఆధ్యాత్మిక మాసపత్రిక



నీ దేవుడైన యెహోవా
... నీకు మేలగునట్లు
నిన్ను వర్ధిల్లజేయును.

ద్వితీయో 30:9,10

33
1976 - 2009
సంవత్సరాలుగా
దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu monthly since 33 years*

డిసెంబరు 2009 | సంపుటి 33 | సంచిక 12

**వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు:**
ఆచార్య ఆరార్కే మూర్తి

**ప్రచురణకర్త, సంపాదకులు:**
డా॥ దేవసహాయం దండల

సహకారం:
పాస్టర్ పి. సురేశ్ బాబు

సంపాదక వర్గం:
బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం,
బ్రదర్ ఎన్. దేవానంద్, బ్రదర్ ఆర్. పాల్జై,
శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్

సహాయ సంపాదకులు:
బ్రదర్ డా. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్

## ఈ సంచికలో

| | |
|---|---|
| దేవుని కుమారుడు | 6 |
| చింతలేదిక యేసు పుట్టెను | 8 |
| తెలుసుకోవడం | 10 |
| నిజమైన క్రిస్మస్ | 12 |
| క్రిస్మస్ మూడు ప్రశ్నలు | 20 |
| క్రిస్మస్ బహుమతులు | 22 |
| పండుగ చేద్దాం రండు | 24 |
| కుమారుడు | 26 |
| క్రిస్మస్ క్లుప్త ప్రసంగాలు | 28 |

మా అడ్రస్
**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**
51-4-12, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల,
విజయవాడ - 520 004,
ఫోన్ : 2456547, సెల్. 9490113300
E-mail: spandana1976@gmail.com

Founder & hief ditor
A HA YA M HY

Printed, Published and owned by
DEVASAHAYAM DANDALA
Printed at Spandana Offset Printers, Suryaraopet,
VJA-2. Ph:2430148, For Spandana Graphics &
Published from # 30-3-13,
Durga Agraharam, Vijayawada - 2.

### చందా వివరాలు

| | స్వదేశంలో |
|---|---|
| 1 సంవతురం | రూ. 150 |
| జీవిత సబ్యత్వం | రూ. 2000 |
| పోషక సబ్యత్వం | రూ. 150 (ప్రతినెల) |

**ప్రత్యేక మనవి**

ఈ నెలనుండల సం. చందా రు.150 గా చేశాము. వాస్తవానికి సుమారుగా రు.200/- ఖర్చవుతుంది. మిగతా డబ్బు అనేకమంది ప్రియులు ఈ సేవకోసం పంపే కానుకలతో లోటు లేకుండా ప్రభువు కృప చూపుతున్నారు. పరిచర్య అభివృద్ధి కోసం ప్రార్ధించి, ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ సేవా కానుకలు పంపాలని మనవి. కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన **(SPANDANA)** పేరు మీద మా అడ్రస్‌కు పంపాలి. మీ కానుక అందిన వెంటనే స్పందన ఆఫీసు నుండల ఉత్తరం రాస్తాము.

# స్పందన ప్రతిస్పందన



### అద్భుత, ఆశీర్వాదాలు

అయ్యా మీ యొక్క వాక్యపు పరిచర్యలో, మీ ప్రార్థనలో మేము ఎన్నో అద్భుత, ఆశీర్వాదాలు దేవుని ద్వారా పొందుచున్నాము. దేవునికి ఇచ్చుటలో గొప్ప ఆశీర్వాదం ఉంది అని నేను నా నిజజీవితంలో అనుభవించాను. అయ్యా మీ ప్రార్థన మూలముగా దేవుని కార్యం మాలో జరిగింది. నా భార్యకు బి.ఇ.డి సీట్ ప్రభువు దయచేసాడు. మరో గొప్ప దీవెన ఈనెల మేము ఎమ్‌సెట్, ఐసెట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు విషయంలో దేవుడు అద్భుతం చేశాడు. మీ ప్రార్థనలకై మీకు మా వందనాలు.

*పి. ఉదయ్‌కుమార్, కర్నూలు*

### ఆదరణ

13సం॥గా స్పందన మాసపత్రికను మేము చదువుచున్నాము. ఎంతో గొప్ప ఆశీర్వాదములు పొందుచున్నాము. ముఖ్యముగా నా భర్త ఉద్యోగంలో చాలా ఇబ్బందులు కలుగుతున్నా కూడా దేవుని మాటల ద్వారా ఆదరణ పొందుతున్నాము. దుఃఖబాధలలో దేవుడు మమ్మలను ఆదరించడం వలనే ఈ దినమున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. వందనాలు

*యన్.కుమారి, చెన్నై*

### ఉత్తేజం

టి.వి లో మీరు ప్రసారం చేస్తున్న "స్పందన" కార్యక్రమంలో ప్రశ్నల విభాగం చాలా ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఇదివరకే బైబిల్ చదివినా మళ్ళీ మీరడిగే ప్రశ్నలద్వారా బైబిల్‌ను బాగా ఆరా తీసి దేవుని గూర్చిన విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఎంతో సహాయంగా, ఆనందంగా ఉంది. మా ఆత్మీయ జీవితాలను వృద్ధిచేసుకొడానికి ఎంతో దోహదపడుతుంది. ప్రశ్నలు ఇక్కడ, జవాబు ఎక్కడ అని వెదికి మాకు తెలియకుండానే అధ్యాయాల వారిగా ఒకపుస్తకం వెంట మరోపుస్తకం చదవడం జరుగుతుంది. తెలియకుండానే నేను ఇన్ని అధ్యాయాలు చదివానా! అని ఆశ్చర్యం కలుగుతుంది.

*యమ్. ఎలిజబెత్, తిరుపతి*

## పెరిగిన స్పందన సం॥ర చందా

గత అనేక సం॥రాలుగా స్పందన సం॥ చందా రు.100 గానే ఉంచాము. తద్వారా అందరికీ అందుబాటులో ఉటుందని ఆశ. అయితే ఈ మధ్యకాలంలో ప్రతివిషయానికి ధరలు బాగా పెరిగిపోయినవి. పేపరు, ప్రింటింగ్, పోస్టల్ చార్జీలు, సిబ్బంది రెమ్యూనరేషను మొ॥లయిన ఖర్చులన్నీ బాగా పెరిగిపోయాయి. అంత మాత్రమే కాకుండా స్పందన సేవలు కూడా చాలా ఎక్కువయ్యాయి. ఏడు విధాలయిన పరిచర్యల ద్వారా దేవుని సేవ చేయగలుగుతున్నాము. ప్రత్యేకించి పత్రికా పరిచర్య చాలా ఖర్చుతో కూడిన పని. 2009 సం. జనవరి నుండి పత్రిక సైజు కూడా పెంచాము. స్పందన అనేక మంది గ్రామ సువార్తికులకు, సేవకులకు ఉచితంగా పంపించబడుతుంది. చాలా మంది సం॥ చందా కంటే తక్కువ పంపేవారికి కూడా స్పందన పంపిస్తాము. ఈ కారణాలన్నిటిని బట్టి ఈ నెలనుండి స్పందన చందా రు.150 కు పెంచక తప్పలేదు. మా ప్రియపాఠకులు సహృదయంతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము.

వాస్తవానికి ఒక్కోచందా దారునికి సుమారుగా రు.200/- ఖర్చవుతుంది. మిగతా డబ్బు అనేకమంది ప్రియులు ఈ సేవకోసం పంపే కానుకలు వినియోగించాలివస్తోంది. అలాకాకుండా స్పందన సం॥ చందాలతోనే నడిపించాలని ప్రార్థిస్తున్నాము, ప్రయత్నిస్తున్నాము. ఈ ప్రయత్నంలో మీవంతు సహకారము కోరుతున్నాము. ప్రార్థనాపూర్వకంగాను, ఆర్థికంగాను, నైతికంగాను మీ సలహాలు, సహకారము ఎల్లప్పుడూ కోరుతూ

ప్రభువు సేవలో - మీ సంపాదకులు

ఆచార్య ఆరార్కే మూర్తి        డా॥ దేవ దండాల

# సంపాదకీయం....

యేసు అనే పేరు ఆయన పుట్టకముందే పెట్టబడాుంది. ఆయన ప్రభాువైన క్రీస్తు. ఈయన యెహోవాయే అన్నారు. ఈ శిశువు దేవుడు అని గుర్తించారు. ఆయన ఇశ్రాయేుకు రాజు. ఆయన తనను తాను స్వచ్ఛాుందంగా బలి పశువుగా సిువకు అప్పగించుకున్నప్పుడే ఈ పేర్లన్నీ సార్ధకమయ్యాయి. ప్రవచనాత్మకంగా అర్ధవంతమయ్యాయి.

యేసు, రాజా అంటే రాజే! రారాజు!! ప్రభాువు!!!

యేసు రాజ్యం ఇహలోక సంబంధాుతం కాదు. అలా అయి ఉంటే ఆయన శిష్యాు ఖడ్గం చేబూని శత్రువూుతో పోరాడేవారు. యూదాుకు రాజ్యం స్థిరపరచటం మొదలైన ప్రవచనాు సరే, క్రైస్తవ విశ్వాసూుకు శుభాుప్రద నిరీక్షణ ఏది? ఆయన రెండోసారి వచ్చి మనాున్ను పరలోకానికి తీసుకవెళతాడు. నిత్యత్వం మన గమ్యం. యేసు పశువూు తొట్టిలో పరుండాున క్రిస్మసు బాుుడు. పొత్తి గుడ్డాుతో పరుండాున పసికందు. కాపరూు యేసు పుట్టుకను ప్రచురం చేశారు. దేవదూతాు క్రిస్మసు వార్త తెచ్చినప్పుడు కాపరూు భాయపడ్డారు. ఇది లోకమంతటికి మహాసంతోషకరమైన శుభావార్త. దేవదూతాు క్రిస్మసు గానం ఇహపరాుును ఉర్రూతాుూగించింది. ఆయనకిష్టులైన వారికి భాూమి మీద సమాదాునం. కాపరూు క్రిస్మసారాదాున కేంద్రం యేసే. ఆద్యాుత్మిక సత్యారాదాున అది. దేవదూతల్లాగే కాపరూు క్రిస్మసాశీర్వాదాు పొందారు గాని కాపరూు ఉద్రేకం, సాుక్ష్యం దేవదూతాున్ను ఆశ్చర్యపరిచాయి.

కాపరూు తమ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. దేవుణ్ని మహిమ పరిచారు. క్రిస్మసు ప్రవక్త సుమెయోను యేసు శిశువును చేతుల్లో ఎత్తిపట్టుకొని ఇశ్రాయేు జాతీయ ఆదరణను ప్రకటించాడు. యేసు వివాదాస్పదమైన గుర్తు అన్నాడు. మరియ కన్న శిశువు నందు వారు రక్షకుణ్ని చూచారు. యూద యాదేతరూుకు విమోచకుణ్ని చూచారు.జ్ఞానూు ఆయనలో రాజును చూచారు. జ్ఞానూును నడుిపించిన తార దేవుని షెఖీనా మహిమ!

క్రీస్తునందు బాంవదేయుడు - ఆరార్కె

# మనలో మాట....

క్రీస్తునందు ప్రియ పాఠకులకు,

మీకు పరలోక సైన్యసమూహము, దేవుని దూతలు స్తోత్రముతో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. **'సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమ ఆయనకిష్టులైన ప్రజలకు భూమిమీద సమాధానము కలుగును గాక!' (లూకా 2.14)**

మరో సం॥ క్రిస్మసులో ప్రభువునందు ఆనందిస్తూ ఆయనను స్తుతించే ఈ భాగ్యానికై దేవునికి స్తోత్రాలు. క్రీస్తునందు మీరు వర్ధిల్లాలని, అన్ని విషయాలలో అభివృద్ధి చెందుతూ దేవుని చేత ఆశీర్వదింపబడిన వారుగా ఉండాలని మీ కోసం ప్రత్యేకం విజ్ఞాపన చేస్తున్నాము.

క్రిస్మసు గాథలో సుమయోను భక్తుని జీవిత విశేషాలు మనకెన్నో ఆధ్యాత్మిక పాఠాలు నేర్పిస్తాయి.

సాధారణంగా వృద్ధులయిన దైవజనులతో గడిపే సమయం ఎంతో ఆశీర్వాద కారణంగా ఉంటుంది. ప్రభువుతో వారి గడిపిన మధుర క్షణాలు వారి అనుభవాలు తెలుసుకుంటే ఎంతో ఆసక్తి కలిగిస్తాయి. మన ఆధ్యాత్మిక జీవితాల్లో ఎంతో ప్రోత్సహించబడతాము.

<u>లూకా **2.25-32**</u> వరకు గల వాక్యభాగంలో సుమయోను భక్తుని జీవితంలోని కొన్ని విశిష్టతలు.

**1) నీతిమంతుడు** - దేవుని చేత నిర్దోషి అని ఎంచబడినవాడు.

**2) భక్తిపరుడు** - దేవునియెదుట, మనుష్యుల యెదట తన భక్తి జీవితాన్ని కాపాడుకున్నాడు.

**3) ఇశ్రాయేలు ఆదరణ కోసం కనిపెట్టాడు** - దేవుని వాగ్దానాలు, తన ప్రజల దీవెనకోసం ఎదురు చూచినవాడు

**4) పరిశుద్ధాత్మ అతని మీద ఉన్నాడు** - పవిత్రాత్మే కాదు, ప్రవచనాత్మను కూడా గలిగిన భక్తుడు.

*గమనించాలి. సరిగ్గా మరియ, యోసేపులు యేసు శిశువును దేవాలయంలోనికి తెచ్చే సమయానికి ఆత్మ చేత నడిపించబడి సుమయోను దేవాలయంలో ఉన్నాడు. అవును, మనం దేవుణ్ణి కలుసుకోవాలన్నా, ఆయన్ను గురించి ఎక్కువ తెలుసుకోవాలన్నా ఆత్మకు మనం వశమైపోవాలి! తన చేతులలోనికి ఆ శిశువును తీసుకోగానే తనకు తెలిసిపోయింది. తన కౌగిలిలో ఉన్నది దేవాది దేవుడు, రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు. ఆ దివ్య సాక్షాత్కారానికి భక్తుడు ఎంత పులకించిపోయి ఉంటాడో కదా! జన్మ ధన్యమయింది. ఇప్పుడు ప్రభువును స్తుతిస్తున్నాడు. భక్తులు ప్రభువును స్తుతిస్తారు, ఆరాధిస్తారు.*

**5) నీ మాట చొప్పున** - దేవుని బిడ్డల జీవితాల్లో దేవుని వాక్యం, వాగ్ధానాలు అక్షరాలా నెరవేరుతాయి.

**6) నీ రక్షణ నేను కన్నులారా చూచాను** - సర్వలోకపాపాలను పరిహరించే దేవుని గొర్రెపిల్ల తన చేతుల్లో ఉంది. ఆ రక్షణను భక్తుడు కౌగిలించుకుని ఉన్నాడు.

**7) సమాధానంతో నీ దాసుని పోనిస్తున్నావు** - అవును యేసయ్యను సంధించిన జీవితాలు శాంతి, సంతోషాలతో విరాజిల్లుతాయి. అలాంటి భక్తులు మరణాన్ని సహితం 'మహిమకు వెచ్చించబడ్డారు' అనే భావన కలిగియుంటారు.

ఈ విషయాలు దేవుని వాక్యాన్ని చదివి మీరూ ధ్యానించండి. మరెక్కువైన విషయాలు ప్రభువు మీకు బోధిస్తాడు. దైవాశీస్సులు.

క్రీస్తునందు మీ సోదరుడు,

దేవ దండు



## ఈ మాసపు ప్రసంగము

ఆచార్య ఆరార్కే

# దేవుని కుమారుడు



**యెషయా ప్రవక్త 9.6,7**
**యేసుక్రీస్తును ప్రవచనాత్మకంగా వర్ణించాడు.**

**మనకు శిశువు పుట్టాడు. కుమారుడు అనుగ్రహించబడ్డాడు.** ఆయన భుజం మీద రాజ్యభారం ఉంటుంది. ఆశ్చర్యకరుడు. ఆలోచన కర్త. బలవంతుడైన దేవుడు. నిత్యుడైన తండ్రి, సమాధానకర్త అయిన అధిపతి అని అతనికి పేరు. ఆయన వచ్చి దావీదు సింహాసనాన్ని, రాజ్యాన్ని నియమిస్తాడు. అపరిమితమైన వృద్ధి, క్షేమము కలిగిన రాజ్యమది. ఆయన సింహాసనాసీనుడై పరిపాలన చేస్తాడు. క్రీస్తు పుట్టక మునుపు 740 సం॥రాల క్రిందట యెషయా ఆశ్చర్యకరుడైన యేసును చూచాడు. ప్రవచించాడు. యేసు అందరిలో అతి ఆశ్చర్యకరుడు. పాత నిబంధనలోని భక్తులందరికంటే కొత్త నిబంధనలోని, వ్యక్తులందరి కంటే యేసు ఆశ్చర్యకరుడు.

### పరిశుద్ధాత్మ శక్తి

మరియ గాబ్రియేలు ద్వారా వార్త విన్నది. తను దయాప్రాప్తురాలు. సర్వోన్నతుడు ఆమె గర్భాన పుట్టబోతున్నాడు. ఆమెకీ వార్త ఆశ్చర్యమనిపించింది. పరిశుద్ధాత్మ శక్తి వల్ల దేవుడు శిశువై ఆశ్చర్యకరమైన రీతిగా అవతరించాడు. మరియకు అర్థం కాలేదు. కాని ఈ ప్రవచనాన్ని నమ్మింది. యేసు పుట్టేవరకు మరియకు యోసేపుకు వైవాహిక సంబంధం లేదు. దేవుని కాల నిర్ణయం ప్రకారం మరియ యేసును కన్నది. పశువులపాకలో యేసు పుట్టాడు.

### దేవదూతల కబురు

అదే సమయంలో కాపరులకు యేసు పుట్టాడని దేవదూతలు వార్త అందించారు. పరలోక గాయకులు పాటలు పాడారు. యేసు పుట్టుకతో మానవ చరిత్ర రెండు విభాగాలుగా చీలింది. పశువుల పాకకు వెనక క్రీస్తుపూర్వం. తర్వాత క్రీస్తు శకం. మానవ తండ్రి లేకుండా ఏ శిశువూ పుట్టడు. కాని యేసు పుట్టుక ఆశ్చర్యం. యేసు దేవుడు, మానవుడు కూడా. ఆయనకు తండ్రి దేవుడే! తల్లి మానవమాత్రురాలు. క్రీస్తులో దేవమానవ స్వభావాలు రెండూ ఉన్నాయి. యేసు మనకు రక్షకుడు.

మనకు దేవునికి మధ్యవర్తి. దేవుని ఎదుట మనకు ఉత్తరవాది. గనుక ఆయన దేవుడే. అంతే కాదు మనకు స్నేహితుడు.

మనపట్ల సానుభూతి గలవాడు. మన కష్టసుఖాలను అవగాహన చేసుకున్నవాడు. గనుక ఆయన నరుడే. దేవ స్వభావంతో భూమ్యాకాశాలను సృజించాడు.

## జ్ఞానుల కానుకలు

యేసుక్రీస్తు దేవ నరుడు. దేవుడే మానవజన్మ ఎత్తాడు. యేసు బెత్లెహేములో పుట్టాడు. యేసు దేవుడు అభిషేకించి పంపిన మెస్సీయా. జ్ఞానులు యేసురాజును సందర్శించి కానుకలిచ్చారు. వారు తెచ్చిన కానుకలు మౌనభాషలో యేసు వ్యక్తిత్వాన్ని ఆయన సౌశీల్యాన్ని ప్రకటిస్తున్నాయి. బంగారం దేవత్వాన్ని పరిశుద్ధతను సూచిస్తుంది. సాంబ్రాణి పరిమళ సువాసనకు సంకేతం. బోళం యేసు మరణాన్ని చూపుతుంది. బోళం మరణించిన వారిని సమాధిలో చేసేటప్పుడు వాడతారు. అంతేకాదు బంగారం తెచ్చిన వారు జ్ఞానులు, సాంబ్రాణి తెచ్చినవారు యాజకులు, బోళం తెచ్చినవారు వైద్యులు. యేసుక్రీస్తునందు ఈ మూడు పరిచర్యలు ఏకీభవించాయి, కేంద్రీకరించబడ్డాయి.

## దేవుని కుమారుడు

యేసు కన్యక గర్భాన పరిశుద్ధాత్మ శక్తిచేత జన్మించాడు. కావున దేవ నరుడు. మరియ యేసు మానవతను గర్భాన ధరించింది. యేసు నజరేతులో పెరిగాడు. మరియ యోసేపుల పిల్లవాడుగా మాత్రమే కాదు. ఆయన అసలు గుర్తింపు దేవుని కుమారుడు. యేసుప్రభువు తన పన్నెండవ యేట చెప్పినమాట "నేను నా తండ్రి పనిమీద వచ్చాను". అదే పనిమీద ఉంటాను. తాను వచ్చిన పని, తన తండ్రి చిత్తం ఇవే ఆయనకు అన్నపానాలు. యేసు బాప్తీస్మం పొందాడు. తండ్రి కుమార పరిశుద్ధాత్మలు ఒకచోట సమావేశమయ్యారు.

తండ్రి అన్నాడు - ఇదిగో నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేను ఆనందిస్తున్నాను. యేసు మానవులకు వచ్చే శోధనలన్నింటిని గెలిచాడు. ఆదాము సైతాను శోధనలకు లొంగిపోయాడు కాని యేసు కడపటి ఆదాము. ఈయన గెలిచాడు. యేసు బోధించాడు. ఆయన ప్రబోధాలు అధికారపూర్వకమైనవి. యేసు తన మాటలో, చేతలో దైవశక్తిని కనబరిచాడు.

## యేసులో నేను, నాలో యేసు

యేసునాలో నేను యేసులో - అనేది in కవుల సత్యమిది. ఈ రెండూ క్రైస్తవ ఉద్యమానికి స్ఫూర్తి! కన్యక గర్భధారణ అనేది యేసావతార సంకేతం. యోహాను 10.30 యేసు ఉవాచ. నేను తండ్రీలు ఏకమై ఉన్నాము. యేసు శరీరంలోనికి పరిశుద్ధాత్మ మనల్ని ప్రవేశపెట్టాడు. యేసు సార్వత్రిక శరీరంలో విశ్వాసులం మనమందరం సాటి అవయవములం. యేసుకు ఏ విశ్వాసీ వేరై ఉండడు.

యేసు రారాజు, మహాచక్రవర్తి, ఆశ్చర్యకరుడు. పారలౌకిక ఆలోచనలకు ఆయనే మూలం. బలశాలి, నిత్యుడు, సమాధాన కర్త. ఆయన మానవునికి, దేవునికి ఏకైక మధ్యవర్తి. యేసు రాజ్యం సుభోజ్యం. శ్రేయోరాజ్యం. యేసు రాజ్యంలో యుద్ధ ఖడ్గాలు నాగేటి నక్కులవుతాయి. ఈటెలు మచ్చు కత్తులవుతాయి. యేసు మహాత్మ్యాన్ని గురించిన జ్ఞానంతో భూమి నిండా పోతుంది చూడండా. యేసునామం దేవుని పిల్లలందరికి వారసత్వంగా సంక్రమిస్తుంది. యేసు విశ్వాసిలో నిలిచి ఉంటాడు. అలాగే విశ్వాసి యేసునందు నిలిచి ఉంటాడు. ఇది అద్వైత భావన.

విశ్వాసి జీవం క్రీస్తుతో కూడా దేవుని యందు దాచబడి ఉంది. "సేఫ్టీలాకర్". కొలస్సీ 3.3. యేసుక్రీస్తు విరాట్పురుషుడు. అనంతుడు. విశ్వకర్త. విశ్వబ్రహ్మ, సృష్టికర్త, విశ్వవ్యాపి, పరమాత్మ, జగద్రక్షకుడు, తేజోమయుడు, తేజసులో ఉన్నవాడు. క్రీస్తునందే అమర్త్యత, అమృతసిద్ధి! సమస్త ప్రజలారా నాలోకి రండి విశ్రమించండి. అబ్రహాము నుండి జాతీయ ఆశీర్వాదం పాలస్తీనా భూమి. భౌగోళిక ఆశీర్వాదం. దావీదు రాజ్యం! చివరికి విశ్వాసి హృదయంలోకి అన్నీ వచ్చేశాయి.

*"నాలో నీవు, నీలో నేను -*
*మధురమైన అనుభూతి*
*మహిమ నిరీక్షణ కొత్త సృష్టి -*
*యేసు, నీ దివ్యకృపా దృష్టి"*

జీవిత సత్యాలు



– డా॥ దేవ దండు

# చింతలేదిక యేసు పుట్టెను.....



**'చింతలేదిక యేసు పుట్టెను' అంటూ పాటయితే పాడుతాం గాని ఆ పాటలోని అనుభవం మన స్వంతమేనా? ప్రాముఖ్యమైన ప్రశ్న. క్రిస్మసులోని ప్రముఖ సందేశం ఇదే! చింత, బాధ, భయము వీటన్నిటినుండి మనల్ని విడిపించటానికే ప్రభువు మానవుడుగా ఈ లోకానికి వచ్చాడు.**

అసలు ఈ భయం మానవపతనాన్నుండే ఆరంభమయింది. ఆదికాం. 3.8-10. ఒకప్పుడు నాకు పాము అంటే ఎంతో భయం ఉండేది. కనీసం బొమ్మను కూడా చూడలేను. ఓసారి వాక్యం చదువుతూ ఉండగా **'వారు నాగుపాములను ఎత్తి పట్టుకొందురు'** (మార్కు 16:18) మీలో కూడా ఈ భయం ఉందేమో, దేవుని వాక్య వాగ్దానాలే మన భయాలనకు విరుగుడు! హల్లెలూయా!! చాలా మందికి ఎత్తయిన స్థలాలకు వెళ్లాలంటే భయం. కొందరికి విమానం ఎక్కాలంటే భయం. రోగమొస్తుందేమోనని, ఆర్థికంగా వెనుకబడిపోతామేమోనని, వృద్ధాప్యానికి, వెంట్రుకలు నెరస్తున్నా యని ఇలా చాలా విషయాలకు అనేకమంది భయపడుతూ ఉంటారు. బైబిలు గ్రంథంలో కూడా అనేకమంది భయపడినట్లు మనం చూస్తాము. అబ్రాహాము భయంతో తన భార్యను సోదరి అనిచెప్పాడు, అదే పొరపాటు తన కుమారుడు ఇస్సాకు చేశాడు. యాకోబు అన్నకు భయపడి పారిపోయాడు, మోషే ఫరోకు భయపడ్డాడు. శిష్యులు తుఫానుకు భయపడ్డారు.

చిన్నతనంలో స్కూల్లో నాకు టీకాలు వేశారు, అవి రియాక్షన్ అయి శరీరమంతా ఎలాగో అయిపోయింది. చనిపోతానేమో అనుకున్నారు. నాన్నగారు ఇంట్లో లేరు, అమ్మ ఓ ఏడుస్తూ ఉంది. చాలా నీరసంగా ఉంది, ఏమవుతుందోనని నాకు కూడా చాలా భయమేసింది,కళ్లు తెరవాలంటే భయం. బలవంతంగా కళ్లు మూసుకుని అలా నిద్రపోయేవాణ్ని. అయితే మధ్య రాత్రికి, 'అయ్యా, బాబూ' అంటూ ఓ స్వరం వినిపించింది. ఆ మాటలు మొదట సరిగ్గా అర్థం కాలేదు. మగతలో ఆ స్వరం వినగానే భయమేసింది. అయితే, జాగ్రత్తగా ఆ మాటలు వింటే అవి మా నాన్న మాటలు, ఓ! ఎంత ధైర్యమొచ్చిందో! కళ్లు తెరిచి చూస్తే నేను మా నాన్న గుండెలమీద పడుకుని ఉన్నాను. ఎంత త్వరగా కోలుకున్నానో! కారణం మా నాన్న నాకు దగ్గరగా ఉన్నారనే ధైర్యం. ఈ క్రిస్మసులో కూడా అలాంటి విషయాలనే మనమూ కలిగి ఉన్నాం...

యేసు ప్రభువు జన్మను గురించి తెలుపటానికి దేవుడు తన పరలోక దూతలను మూడు సార్లు ఈ భూమిమీదకు పంపాడు. ఈ వార్త చెప్పిన ప్రతిసారి విన్నవారు చాలా కలవర పడ్డారు, భయపడ్డారు. అయితే వారు సమాధాన వార్తతో కూడా

వచ్చారు. మూడు సార్లు **'భయపడకుడా'** అని చెప్పారు.

**1) మరియా, భయపడకుము.**

**2) యోసేపూ, ...భయపడకుము**

**3) కాపరులతో... భయపడకుడు.**

నాడు దూతలు చెప్పిన ఆ మాట నేటి మన జీవితాలకు కూడా అన్వయించుకుందాం!

## లూకా 1.26-38

## దేవుని సంకల్పానికి భయపడకు

**మానవులకు అసాధ్యాలు కావచ్చు గాని దేవునికి సమస్తమూ సాధ్యమే. తన ప్రజల జీవితాలలో దేవుని ఉద్దేశాలు నెరవేర్చుకోటమే దేవుని ప్రణాళిక.**

### మరియ ప్రశాంత జీవితం

గబ్రియేలు దూత మరియను దర్శించినపుడు ఆమె వయసు సుమారు 14, 15 సం॥రాలుండవచ్చు. ఓ యువతిగా తన జీవితాన్ని గురించి ఏ అమ్మాయి అయినా ఎలాంటి కలలు కంటారో, ఊహించుకుంటారో మరియ కూడా అలాంటి అభిప్రాయాలు ఆలోచనలు కలిగి ఉండొచ్చు. తన భవిష్యత్తు, పెళ్లి, ఇల్లు, తన కుటుంబము. అప్పటికి యోసేపు అనే యువకునితో మరియకు ప్రధానమయింది. మరియ తన జీవితాన్ని భయభక్తులతో కాపాడుకుంటూ దేవుని కృపకు పాత్రురాలయింది. భయభక్తులతో జీవితాన్ని కొనసాగిస్తోంది. మరియ జీవితం చాలా సజావుగా సాగి పోతోంది. తన జీవితానికి అవసరమయినవన్నీ మరియకున్నాయి.

*మన జీవితం మనం అనుకున్నట్టు మన ప్రణాళికల ప్రకారం వెడుతుంటే మనం చాలా సంతోషిస్తాము. జీవితం సజావుగా, ఒడుదుడుకులు లేకుండా ఉంటే చాలా సంతోషిస్తాము. అయితే జీవితంలో కొన్ని సార్లు గాలి, తుఫాను మన జీవితాన్ని అతలాకుతలం చేయవచ్చు.*

### మరియ జీవితానికి సవాలు –

గబ్రియేలు తన సందేశాన్ని మరియకు వినిపించగాని తన జీవితం తలక్రిందులయినట్టు మరియకు అనిపించిఉండొచ్చు. దేవుని మహిమ కోసం తను ఓ నిందను, అవమానాన్ని భరించాలి. స్త్రీలందరి లోనికి ఆశీర్వదించబడిన పరిస్థితే అయినా నాటి సామాజిక పరిస్థితుల్లో అది చాలా గడ్డు సమస్య.

*మన జీవితాల్లో కొన్నిసార్లు ప్రతికూల పరిస్థితులెదుర్కొనాలి వస్తుంది. చాలా భయమేస్తుంది. దేవుడు కొన్ని సార్లు భరించలేని పరిస్థితులను అనుమతిస్తాడు. భయపడకూడదు. దేవునిమీద విశ్వాసముంచి ముందుకు సాగాలి, ఆ కఠిన పరిస్థితులే మనల్ని మన జీవితాశయం చేరుకోటానికి మనల్ని మలచుటానికి ఇంకా ప్రభువును ఎక్కువగా తెలుసుకోటానికి, మన ఆధ్యాత్మిక జీవితాల్లో బలపడాలి, అభివృద్ధి చెందటానికి ఉపయోగపడతాయి.*

*గమనించాలి, మత్తయి 16.24 సిలువను మోయటం విశ్వాస జీవితంలో తప్పనిసరి. ప్రస్తుతం అది మనకు చాలా కష్టంగా కనిపించవచ్చు గాని అంతిమ ఫలితాలతో పోలిస్తే ఈ శ్రమలు ఎన్నదగినవి కావు. మాటలు ఎంతైనా వాస్తవమే కదా?!*

### మరియ జీవిత సమర్పణ

తన మీదకు నింద వస్తుందని తెలిసినా, అవహేళన పాలవుతానని తెలిసినా ప్రభువు చిత్తమే తన జీవితంలో జరగాలని మరియ తీర్మానించుకున్నది. తను అలా చేసి, మనల్ని మనం దేవునికి ఆయన సంకల్పాలకు విధేయత చూపాలని, మనల్ని మనం దేవునికి అప్పగించుకోవాలనే గొప్ప మాదిరిని చూపింది. దేవుడు మనకెప్పుడూ కీడు చేయడు. జీవితంలో మనకెలాంటి పరిస్థితులెదురయినా, దేవుడు ఆ విషయాలను తనకు మహిమార్థంగా మార్చుకుంటాడు. మనం ఆయన్ను గురించి ఇంకా ఎక్కువ తెలుసుకోటానికి ఆ విషయాలు సాయపడేట్టు చేస్తాడు.

## 2) మత్తయి 1. 18-25.

## దేవుని ప్రణాళికకు భయపడకు.

**వెనువెంటనే విధేయత చూపాలి వచ్చినపుడు భయపడకూడదు.**

### యోసేపు జీవితంలోని బాధలు

మరియ వలె ఓ యూదా యువకునిగా నాటి సమాజంలో మంచి భక్తిపరుడు యోసేపు. ఓ పవిత్రురాలైన యూదా కన్యను తను వివాహమాడ బోతున్నాడు. అన్నీ విషయాలు బాగానే గడుచి పోతున్నాయి. ఆ సమయంలో ఒక కఠోర వార్త. తనకు మరియకు వివాహం కాకముందే మరియ గర్భవతి. ఎలా భరించగలడు ఈ వార్తను. యోసేపు ముందున్న కర్తవ్యాలు రెండు.

1) రహస్యంగా మరియను విడనాడవచ్చు. 2) లేదా ప్రజలందరిముందు ఆమెకు విడాకులిచ్చి, అవమాన పరచి, హేళన పాలయ్యేట్టు చేయవచ్చు. ఇలా చేస్తే ఆమెకు మరణ శిక్ష తప్పదు. ద్వి.కాం. 24.

### యోసేపు జీవితంలో ఆధిక్యత

ఈ పరిస్థితుల్లో దేవుడు తన దూతను పంపి దేవుని ప్రణాళికను వివరించాడు. మెసియాను ఆధ్యాత్మికంగా,

(మిగతా 14వ పేజీలో)



ఆర్. పాలూజై

# తెలుసుకోవడం..!



**నడవడానికైనా, నిలువడానికైనా, పరుగిడడానికైనా, పైకెగరడానికైనా, అసలు ఏ పని చేయడానికైనా ప్రాథమిక సూత్రాలనేవి తెలుసుకోవడం తప్పనిసరంటారు విజ్ఞులు, అనుభవజ్ఞులు.**

**మానవుడు** నేలపైనే కాదు, నీటిపైన నడవడం కూడా సులభమే. నీటిపైన అడుగులెక్కడెలా వేయాలో తెలిస్తే చాలు అని కూడా సెలవిస్తారు తర్కజ్ఞులు. ఈ సూత్రాలు, శాస్త్రాలు మాటలా ఉన్నా అసలు తెలుసుకుంటే తెలిసేదే విద్య. తెలుసుకొనకుంటే ఇక మిగిలేదే మిథ్య. గ్రీకులు జ్ఞానాన్ని తెలుసుకున్నా, యూదులు సూచకక్రియలను తెలుసుకున్నా, పరిసయ్యులు ధర్మశాస్త్రాన్ని తెలుసుకున్నా, కొందరు ఆచారాలను, మరికొందరు సాంప్రదాయాలను, మొత్తానికి ఎవరేం తెలుసుకున్నా, తెలుసుకోవడమనే అంతులేని వింత కథలలో, "తెలుసు కోవడం", "తెలుసుకోకపోవడం" అంతా వ్యక్తిగతం. ఇంతకీ ఇక్కడి విషయానికొస్తే...

## జ్ఞానులు

జ్ఞానులు, గగనాన మెరిసిన ఆ నక్షత్రపు గమనాన్ని గమనించి, యేసు జననకాలాన్ని గణించి, ఆయన జన్మస్థలాన్ని తెలుసుకుందామని రాజును కలుసుకున్నారు గానీ, రాజునుండి వారు తెలుసుకుంది తక్కువ, వారినుంచి రాజు తెలుసుకుంది ఎక్కువ. ఉత్సాహం అపరిమితమై, ఆలోచన పరిమితమై, వివరాలు తెలుసుకోవడానికి వెళ్ళినవారే, శత్రువుకు వివరాలు తెలియజేయడమనేది ఇక్కడి మలుపు. తరువాత వారు యేసును దర్శించుకుని, పూజించుకొనగలిగినా, తిరుగు ప్రయాణంలో వేరొక మార్గాన వెళ్ళవలసిరావడం, యోసేపు మరియలు బాలుడైన యేసుతో ఐగుప్తుకు వెళ్ళి తలదాచుకోవలసిరావడం మొదలైనవన్నీ ఆ తెలియజేయడపు పర్యవసానాలేనని తీరిగ్గా తెలుసుకునేఉంటారు. జ్ఞానులు యేసును (గూర్చి) తెలుసుకోవడం దైవికమైనా, తొందరపాటు వారి ఉత్సాహానికి ఉత్పాతంలా పరిణమించడంతో, తెలుసుకొనిన జ్ఞానులకు, తెలుసుకొనబడిన యేసుకు తిప్పలు తప్పలేదని తెలుసుకోక తప్పదు.

హేరోదు ఆ తెలుసుకోవడం అంతటితో ఆపకుండా, ప్రధాన యాజకులను, శాస్త్రులను సమావేశపరచి, మెసీయాను గూర్చిన

వివరాలు ఇంకా చాలా, చాలా తెలుసుకున్నాడు. తదుపరి కలిగిన అంగలార్పు జనులకు కలగని ఓదార్పు. ఇత్యాది వివరాలన్నీ వివరంగా తెలిసినవే. యేసెక్కడ జనించెనో తెలుసుకోవడం హేరోదుకు యాదృచ్ఛికమైనా, యేసెవరో తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం వల్ల, జనులకు కడకు కన్నీళ్ళే మిగిల్చాడనేది ఈ ఎపిసోడ్‌లో మనం తెలుసుకునే సారాంశం.

### పేతురు

నీళ్ళమీద నడుస్తూ వస్తున్నది ప్రభువని తెలుసుకున్నాడుగనుకనే, సీమోను ధైర్యం చేసి నీటిమీద నడవడం ప్రారంభించినా, క్రింద నీటి ఉరవడిని చూసుకుని జడుసుకోవడంతో, అదుపు తప్పి అడుగుకు మునిగిపోవడం ప్రారంభించాడు. అంతట యేసు, 'ఎందుకు సందేహించితివని' గద్దిస్తూ పైకిలేపడంతో బతుకుజీవుడా అంటూ బయటపడి ఊపిరి పీల్చుకున్నాడు. అర్థమయ్యేదేంటంటే, పరసంబంధమైన విషయాలు తెలుసుకొనగోరేవారు, లోకసంబంధమైన పారంపర్యాచారాలను కూడా తెలుసుకొనగోరితే, సందేహాలు చిగుర్చుతాయి. మొక్కుబడి జీవితాలు మొదలవుతాయి. లోకంలో ముంచి తేల్చుతాయి. యేసుతో సన్నిహితంగా మెలిగిన తరువాత కూడా, ఆయనెవరో తెలియదని బొంకవలసిన స్థితి పేతురుకు వచ్చింది. సన్నిహితంగా వున్నా, సంపూర్ణంగా తెలుసుకొనకపోతే, బొంకవలసిన గతిపడుతుందని, బ్రతుకు బేరమైపోతుందని ఇక్కడ మనం తెలుసుకోవలసిన హితం.

### జక్కయ్య

యేసును తెలిసికొనగోరిన జక్కయ్య, పొట్టివాడవడం చేత, మేడి చెట్టెక్కి ఆయనకోసం నిరీక్షిస్తుంటే, యేసే ఆ చెట్టు క్రిందకు వచ్చి 'జక్కయ్యా! క్రిందకు దిగు' అని పిలుస్తుంటే, అతని ఇంట భోజనం చేయడానికి వెళుతుంటే, ఓ వైపు జనులు సణుగుతుంటే, మరోవైపు ఇతడును అబ్రహాము కుమారుడే! నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నదని' ప్రభువు చెప్తుంటే, ఆశ్చర్యపోవడం జక్కయ్య వంతయింది. ఆనక అతడు జనుల ధనాన్ని నాలుగంతలు తిరిగి చెల్లిస్తుంటే, నోరెళ్ళబెట్టడం సణుగుకున్నవారి వంతయింది. ఆసక్తితో తెలుసుకొన యత్నిస్తే ఆశించిందే దర్శిస్తుంది. దరిచేరుతుందని తెలియజేస్తుందీ మారిన మనిషి చరితం. ఇంకా తెలుసుకోవాలంటే, నీ కుడి చేయి చేయునది ఎడమ చేతికి తెలియకుంటేనే నీ దాతృత్వం దీవెనగా మార్చబడుతుందని తెలుసుకోవాలి. మీ ప్రార్థనకు ప్రతిఫలమిచ్చునది. వినువారు కాదుగాని, (మత్త 6:5-7) పరలోకపు తండ్రేనని తెలుసుకోవాలి. నిన్ను స్వస్థపరచువానికి నీ పాపములు క్షమించు అధికారం కలదనీ (మత్త 9:6) తెలుసుకోవాలి.

ఇలా ఈ తెలుసుకొనే వృత్తాంతంలో ఏం తెలుసుకున్నా, తెలుసుకోవడంలో తొందరపాటుతనం కూడదని, త్రోవ తప్పరాదని, ప్రయత్నలేమి కూడదని, సందేహపడరాదని, సంపూర్తిగా తెలుసుకోవాలని, ఆసక్తిగా ప్రయత్నించాలని, ఇంకేం తెలుసుకున్నా, ఈ తెలుసుకోవడాలన్నీ కేవలం తెలుసుకోవడానికి గాక, ప్రభువుని తెలుసుకోవడంలోని భాగమే కావాలి. ప్రభువుని తెలుసుకోవడం కోసమే ఆరంభం కావాలి. లోకమాయన మూలముగా కలిగిననూ ఆయనను (యోహా 1:10) తెలుసుకొనలేదు గాని, మనమాయన్ను అనుసరించాలంటే ఆయనెవరో తెలుసుకోవాలి. యేసెవరో తెలుసుగనుకనే ఆయన గొర్రెలు ఆయన స్వరం విని ఆయనను అనుసరిస్తాయి.

గొర్రెలు అంటే గుర్తుకొచ్చింది. మందను కాచుకుంటున్న గొర్రెల కాపరులు, ప్రభువు దూతను చూచి భయపడ్డా, దూత ధైర్యం చెప్పడంతో కుదుటపడ్డారు. యేసు జననాన్ని గూర్చిన సువర్తమానాన్ని తెలుసుకున్నారు. అంబరాన జరిగిన సంబరాన్నంతా మది నిలుపుకున్నారు. ప్రభువే తమకు తెలిపాడని తెలుసుకుని, వెళ్ళి యేసును దర్శించుకుని, తాము తెలుసుకున్న సువర్తమానాన్ని ఇతరులకు తెలుపుకున్నారు. ప్రభువిచ్చిన ఆనందాన్ని గుండెల్లో నింపుకున్నారు.

చివరిగా, తెలుసుకున్న సత్యాన్ని ఇతరులకు తెలుపుకుంటూ పోవడమే, 'తెలుసుకోవడం' యొక్క అంతిమలక్ష్యం అని తెలుసుకోవాలి. ఆ లక్ష్యాన్ని చేరుకోవడంతోనే 'తెలుసుకోవడం' లోని అమరత్వపు ఆనందాన్ని అందుకోగలమనీ తెలుసుకోవాలి. అంతదాకా తెలుసుకుందామా...! ఆనందం అందుకుందామా.....!

రెవ.బి.యస్.ప్రకాశ్

# నిజమైన క్రిస్మస్



**ప్రియమైన 'స్పందన' పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున శుభాలములు, వందనములు.**
**ఈ నూతన వర్తమానము ద్వారా మిమ్మల్ని కలుసుకోవడానికి దేవుడిచ్చిన కృపకై వందనములు.**
**క్రిస్మస్......క్రిస్మస్......హ్యాపి క్రిస్మస్**

**క్రిస్మస్ దినాలలో** ఉన్నాము. సంవత్సరమంతటిలో ఎన్నో పండుగలు వస్తున్నాయి, వెళ్ళుతున్నాయి. కాని క్రైస్తవులు జరుపుకునే పండుగల్లో ఒక విశేషము ఏమిటంటే సంవత్సరము చివరలో క్రిస్మస్, సంవత్సరము మొదటిలో న్యూఇయర్ జరుపుకుంటారు.

## క్రిస్మస్ అంటే

క్రిస్మస్ అంటే ఏమిటి? క్రిస్మస్ అంటే తిని తిరగడం కాదు **తిరిగి జన్మించడం,** కొత్తబట్టలు కట్టడం కాదు. **కొత్త స్వభావం దొరికించడం.** అలంకారాలు ఆర్భాటం కాదు. **హృదయశుద్ధి చేసుకోవడం, ఆరాధన చేయడం.** విందులు వినోదాలు కాదు. **వినయం కలిగి జీవించడం.** జ్యోతులు వెలిగించడంకాదు, **క్రీస్తుజ్యోతిని హృదయంలో ప్రతిష్ఠించడం దేవుని ప్రేమించడం, స్తోత్రించడం, దేవునికి సాగిలపడడం, సాక్ష్యమివ్వడం. సమర్పించడం, ఆలపించడం, ఆనందించడం, జ్ఞానముతో వెదకడం, జ్ఞానం కలిగి** ఉండడం ఇదే క్రిస్మస్ నిజమైన క్రిస్మస్

## నిజమైన క్రిస్మస్

"నీ ప్రజలు నీయందు సంతోషించునట్లు నీవు మరల మమ్మును బ్రదికింపవా" (కీర్తన 85:6) ఈ వాక్యమును బట్టి ఎంతమంది ప్రజలు ఆయనలో ఉండాలి సంతోషపడుచున్నారు. ఈ సంవత్సరపు క్రిస్మస్ వేడుకలలో మనము ఉన్నాము అంటే దేవుడు మనలను బ్రదికించాడు అనికదా! నిజమైన క్రిస్మస్ అనగా క్రీస్తును దొరికించినవారు మారు మనసు, రక్షణ బాప్తిస్మం పొంది, దేవుని యందు భయము కలిగి, నిత్యము ప్రార్థనతో విశ్వాసముగా ఉన్నవారిది "నిజమైన క్రిస్మస్". వీరు ఎల్లప్పుడు పరిశుద్ధముగా మౌనముగా ఉండాలి సాత్వికము, దీనత్వము, సహనము, ఓర్పు, ప్రేమ,

విశ్వాసము కలిగి ఉంటారు. వీరు నోటిమాటలు పరిశుద్ధముగా ఉంటాయి.

"లేనివార్తను పట్టింపకూడదు. అన్యాయపు సాక్ష్యమును పలుకుటకై దుష్టునితో నీవు కలియకూడదు, దుష్కార్యము జరిగించుటకై సమూహమును వెంబడించవద్దు. న్యాయమును త్రిప్పి వేయుటకు సమూహముతో చేరి వ్యాజ్యములో సాక్ష్యము పలుకకూడదు. వ్యాజ్యమందు వాడు బీదవాడైన వానియెడల పక్షపాతముగా నుండకూడదు". నిర్గమ 23:1-3

ఈ విధముగా జరిగించువారే నిజమైన క్రైస్తవులు. వీరు నిజమైన క్రిస్మస్ పండుగ ఆనంద సంతోషములతో నిత్యము జీవిస్తారు.

అంతేగాని సంఘములలో, కుటుంబాలలో రాజకీయం చేయటం, ఒకరిమీద ఒకరు నిందలు వేసుకోవడం, కుళ్ళు, కపటంతో ప్రవర్తించడం, అన్యాయ చూపులు, అన్యాయ పలకరింపులు, అసహ్యంగా మాట్లాడటం ఇలాగు ప్రవర్తించినవారు నిజమైన క్రైస్తవులు అనబడరు సరికదా! వారి జీవితంలో "నిజమైన క్రిస్మస్" యొక్క ఆనందము సంతోషముగా ఉండలేరు. ఇలాంటి క్రిస్మస్ పండుగలు వారి జీవితములో ఎన్ని దొర్లి పోయినప్పటికి బ్రతుకులు మారవు, ప్రవర్తన మారదు చాడీలు చెప్పడం మానరు ఎదర బ్రతుకుల మీద నిప్పులు పోసే, బాడీలాంగ్వేజ్ మారదు. ఇలాంటి మనస్తత్వము ఉన్నవారు దీవించబడరు.

## క్రిస్మస్ మార్పు

ప్రియమైన వారలారా ఈ క్రిస్మస్ దినాలలో మనము దీవించబడాలంటే మనలో కొన్ని మార్పులు అవసరమై ఉన్నాయి.

ఎప్పటినుంచో మనలో పాతుకుపోయిన, బూజు పట్టిన అలవాట్లు మనలోనుండి తీసివేసుకోవాలి. కులమత బేధాలు ఉండకూడదు. క్రీస్తును నమ్మిన దగ్గర నుండి మనమంతా క్రైస్తవులము అని చాటి చెప్పి, విశ్వాసములోనికి ఎదగాలి. చెడు అలవాట్లు మానుకోవాలి. గడచిన సంవత్సరాల నీ పాపమును, వ్యసనాలను దేవుని దగ్గర ఒప్పుకొని విడిచిపెట్టి, ఈ సంవత్సరమైనా దేవునికి దగ్గరగా ఉండి నిజమైన మార్పు పొంది దేవునికి నీ జీవితము సమర్పించుకొని సాక్షిగా నిలబడు.

నెలాంతర కానుకలలోను, వారాంతరపు కానుకలలోను, సంఘపు కార్యక్రమములోను పరిచర్యలోను నేను ముందుగా ఉంటాను అని వాగ్దానము చేసుకొని దేవునిని మహిమపర్చండి. అప్పుడు మీరు దీవించబడతారు. "నిజమైన క్రిస్మస్" సంతోషమును మీ కుటుంబాలతో పంచుకొని జీవిస్తారని ఆశిస్తున్నాము.

**యెహోవాయందు భయభక్తులు కలవారు ఈలాగు ఆశీర్వదించ బడుదురు. కీర్త 128:4**

## ఈ మాసపు పాట

- ఆచార్య ఆరార్కే

### జ్వాలాగర్భిత శుభవార్త

కాస్మోపాలిటన్ మతంకాదు
సన్యాసుల మతం కాదు
సిద్ధాంతాల సమాహారం కాదు
పండుగల ఫలహారం కాదు

ఇది జ్వాలాగర్భిత శుభవార్త
యేసు రాజ్యకేంద్రిత వార్త

దేవునికి మానవునికి మధ్య సంబంధాల
పునర్నిర్మించిన యేసు రక్తం
నరకం నుండి పరలోకానికి బదిలీ
యేసే రక్షకుడని చూపే మహాబలి

ఇది జ్వాలాగర్భిత శుభవార్త
యేసు రాజ్యకేంద్రిత వార్త

సైతాను నిలువెల్లా విషమని
మానవతను నాశనం చేసే శత్రువని
నాలోని యేసు సైతాను కంటే బలశాలి అని
ఎలుగెత్తి చూపే, మాట, పాట శుభవార్త

ఇది జ్వాలాగర్భిత శుభవార్త
యేసు రాజ్యకేంద్రిత వార్త

(9వ పేజీ తరువాయి)

భౌతికంగాను పెంచటానికి దేవుడు తనను ఏర్పరచుకున్నాడు. మానవతలోకెల్లా తనకివ్వ బడిన ఆధిక్యత అసమానమైనది.

దేవుడు తనకప్పగించిన బాధ్యతలను యోసేపు స్వీకరించటానికి సిద్ధపడ్డాడు. తన మీదకు అవమానము, నింద వచ్చినా సరే, దేవుని ప్రణాళికే తన జీవితంలో ప్రాముఖ్యమను కున్నాడు. ఇదే లక్షణాన్ని మనలో ప్రతి ఒక్కరమూ కలిగి ఉండాలి. దేవుని మాటకు అక్షరాలా లోబడిన జీవితం యోసేపు స్వంతం.

**3) దేవుడు ఇచ్చే దానికి భయపడకూడదు.**

**దేవుడిచ్చే రక్షణకు భయపడకూడదు.**

**కాపరుల దీన స్థితి** – నాటి దినాల్లో గొర్రెల కాపరులు సమాజంనుండి, మతపరంగా కూడా వెలివేయబడిన వారు. వారు చేసే పనిని బట్టి వారు మలినమైపోయారని దేవాలయంలోని మతాచారాలలో వీరికి పాలు లేదు. వీరికి నిరీక్షణ కావాలి. అదే వారికిప్పుడు లభించింది.

**కాపరులకు కలిగిన దీవెన** – బహిష్కరించబడిన ఈ ప్రజలు, గొర్రెల కాపరులకే – లోకంలో అవతరించ బోతోన్న దేవుని గొర్రెపిల్ల గురించిన వార్త ముందుగా వచ్చింది. తమనుతాము తగ్గించుకుని ఉండే ఈ కాపరుల జీవితాలు ఎంత ధన్యమైనవి.

కాపరులు రాత్రివేళ ఈ వెలుగునకు భయపడ్డారు. ఈ కాపరులకు శిశువైన యేసు వద్దకు ఎలా వెళ్లాలో దేవదూతలు తెలియజేశారు. ఎంతటి దీవెన! ఆశీర్వాదము!! సామాన్యులకు, అసమానుడు, మహిమరాజును దర్శించే భాగ్యము. ఈ రోజున అలాంటి ధన్యత ప్రతిఒక్కరికీ ఇవ్వబడుతుంది. ప్రకటన 22.17, యోహాను 3.16. ప్రియపాఠకా ఈ ఆహ్వానాన్ని నీవు అంగీకరించావా? దేవుడు వారికి పంపించిన మాటకు విధేయులయ్యారు. ప్రభువును చూచారు, కానుకలు సమర్పించారు. తిరిగి వెడుతూ తాము వినిన సంగతులు, చూచిన సంగతులు అందరికీ ప్రచురము చేస్తూ ఆనందిస్తూ వెళ్లారు.

**భయపడకుడి, అనే మాట మూడుసార్లు మనం చూశాము. ప్రియపాఠకా, నీ జీవితంలో ఉన్న ఎలాంటి భయాన్నైనా ప్రభువు తొలగించి నిన్ను ఆశీర్వదిస్తాడు. క్రిస్మసు ఆశీస్సులు మీకు సమృద్ధిగా కలుగును గాక!**

## CAN THIS BE CHRISTMAS?

hat s all this hectic rush and worry
here go these crowds who run and scurry
hy all the lights - the **rist as** trees
he jolly fat man, tell me please.

hy, don t you now his is the day
For parties and for fun and play:
hy this is **rist as**

So this is **rist as** , do you say
ut where is hrist this **rist as** day
as e been lost among the throng
is oice drowned out by empty song

o, e s not here-you ll find im where
Some umble soul now neels in prayer,
ho nows the **rist** of **rist as** .

ut see the many aimless thousands
ho gather on this **rist as** day
hose hearts ha e ne er yet been opened,
r said to im, **e in t sta**

n countless homes the candles burning,
n countless hearts e pectant yearning
For gifts and presents, food and fun,
And laughter till the day is done.

ut not a tear of grief or sorrow
For im so poor e had to borrow
A crib, a colt, a boat, a bed
here e could lay is weary head.

m tired all this empty celebration,
f feasting, drin ing, recreation
ll go instead to al ary.

And there ll neel with those who now
he meaning of that manger low,
And find the **rist** -this **rist as** .

leap by faith across the years
o that great day when e appears
he second time, to rule and reign,
o end all sorrow, death, and pain.

n endless bliss we then shall dwell
ith im who sa ed our souls from hell,
And worship **rist** -not **rist as**

***Collected by***
**Bro. K. Paramanandam, Tenali**

# 2009 సం॥లో దేవుడు జరిగించిన సేవ





గల్ఫ్ దేశాల్లో ఆచార్య ఆరార్కే, డా॥ దేవ గార్లు





విశాఖ జిల్లా అనకాపల్లి మహాసభలు





ప॥ గో॥ జిల్లా, శ్రీనివాసపురం మహాసభలు



ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మహాసభలు

# 2009 సం॥లో దేవుడు చేయించిన సేవ



ఆరార్కే దేవ గార్ల ఆశీర్వాద ప్రార్థన



పాస్టర్ల సెమినార్లు



క్రిస్మస్‌కు వృద్ధులకు, పిల్లలకు భోజనాలు




విశాఖ జిల్లా ఏజెన్సీ ఏరియా చింతపల్లి మం. చాపరాతి పాలెంలో స్పందన ఆధ్వర్యంలో
రెవ.కె.జాన్ మోజెస్ గారి ద్వారా దుప్పట్లు, చీరలు పంపిణీ

## ఈ క్రిస్మస్ శుభవేళలో......

మా ప్రియపాఠకుల ప్రార్థనలు, ఆర్థిక సహకారముతో ప్రతి సం॥ క్రిస్మసు సంధర్భంగా పేదలకు క్రిస్మసు విందు, చలికి దుప్పట్లు ఇచ్చే సేవ ఈ సం॥ కూడా చేయాలని తలస్తూ ప్రార్థిస్తున్నాము.

క్రిస్మసు రోజున వీధులలోనికి వెళ్లి డిసెంబరు చలి రోజుల్లో కనీసం కప్పుకోటానికి దుప్పటి లేక రోడ్డు ప్రక్కన, వీధుల్లో, బస్టాండు, రైల్వేస్టేషన్ ఇలాంటి ప్రాంతాలలో పడుకున్న వారిని స్పందన సేవా బృందం గుర్తించి వారికి ఈ సాంఘిక సేవ జరిగిస్తాము.

చాలా సార్లు వీరిని వ్యక్తిగతంగా చూస్తేతప్ప వారి బాధ, వేదన మనకు అర్థం కాదు. ఆకలి కడుపుతో, చలికి కాళ్లు కడుపులోనికి ముడుచుకుని పడుకుని ఉంటారు కొందరు. మరి కొందరు ప్లాస్టిక్ సంచులకు, సిమెంట్ సంచులను దుప్పటిలాగా కుట్టుకుని పడుకుని ఉంటారు. రోడ్డు మీద వివిధ రకాల బ్యానర్లు కడుతారు కదా! వాటిని కప్పుకుని పడుకుని వుంటారు కొందరు. ఓ సారి ఈ ప్లాస్టిక్ బ్యానర్లు కప్పుకుని, అవి మళ్లా పోతాయనుకున్నాడో, లేదా ఎవరన్నా తీసుకెడతారనుకున్నాడో గాని తాడుతో దానిని తనకు కట్టుకుని పడుకుని ఉన్న కుర్రాణ్ణి చూశాము. అదేదో కట్టిపడేసిన పెద్ద మూటలా కనిపించింది. మన బృందంలోని సోదరులు అది






లెప్రసీ కాలనీలో పరుపులు పంపిణీ

# క్రిస్మస్ శుభదినాన జరిగే సేవా కార్యక్రమము





ప్రార్థనతో ప్రారంభించి క్రిస్మసు రాత్రివేళ దుప్పట్లు పంచుతున్న స్పందన బృందం

గమనించి పిలిస్తే అందులోనించి ఓ యువకుడు బయటకు వచ్చాడు. కొంత ఆశ్చర్యం, బాధ కలిగాయి. వేడి, వేడి భోజనం ప్యాకెట్లు తీసుకుని ఆత్రంగా తినేవారిని చూస్తే ఎంత ఆకలితో ఉన్నారో అర్థమవుతుంది.

మేమేదో గొప్ప సేవ చేస్తున్నాము అని చెప్పటానికి రాయటం లేదు గాని, అవసరతలో ఆకలితో ఉన్న అనేకమందికి మనం పరిచర్యల ద్వారా, సముద్రంలో చిన్న బొట్టులాంటి ఈ సేవను గురించి మీరు తెలుసుకోవాలని ప్రార్థించి, సహకరించాలని మీకీ విషయాలు రాస్తున్నాము. కనీసం వెయ్యి దుప్పట్లు, వెయి భోజనం ప్యాకెట్లు ఈ సం॥ చేయాలని ఆశిస్తున్నాము. ప్రతి సం॥ విజయవాడలోని, తుమ్మిడి బ్రదర్స్ వస్త్రాలయం వారు చాలా తక్కువ ధరలకే ఈ దుప్పట్లు, విధవరాళ్లకు పంచే చీరలు ఇస్తారు. దాదాపుగా 250రు ఉండే దుప్పట్లు గాని చీరలు గాని మనకు రు.100లకే ఇస్తారు. అంటే వెయ్యి దుప్పట్లకు మనకు లక్షరూపాయలు కావాలి. అలాగే చికెన్ బిర్యాని ప్యాకెట్టుకు సుమారుగా రు.50 ఖర్చవుతుంది. అంటే వెయ్యి ప్యాకెట్లుకు సుమారు 50 వేల రూపాయలు కావాలి.

ప్రార్థించండి, ప్రభువు మిమ్ముసు ప్రేరేపిస్తే మీరు పంపే ఎంత చిన్న కానుక అయినా సేవలో గొప్పసాయమే! లేదా మీరు ఎన్ని దుప్పట్లు, భోజనం ప్యాకెట్లకు సాయం చేయాలనుకుంటున్నారో అంతమందికి అయినా చేయవచ్చు.

'నా తండ్రిచేత ఆశీర్వదింపబడిన వారలారా' అని ఇలాంటి సేవలో సాయపడినవారిని గురించే ప్రభువు చెప్పారు. దైవాశీస్సులు.

స్పందన, ఐయస్‌వి హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ 520 004 ఇండియా.
ఫోన్ 0866-2456547, సెల్. 9948335222











భోజనం ప్యాకెట్లు, దుప్పట్లు పంచే కార్యక్రమం

# లిటిల్ ఏంజల్స్ హోం - పిల్లల సేవ





ఆచార్య ఆరార్కే, డా॥ దేవ గార్లతో హోం పిల్లలు



ప్రార్థనలో..



శ్రీమతి కృపా దేవసహాయం, శ్రీమతి దేవిక గార్లు





భోజన సమయంలో..



హల్లెలూయా..



ఆచార్య ఆరార్కే, డా॥దేవ, బ్ర.అబ్రాహాంగారు

## 80వ జన్మదినోత్సవ స్తుతి సభ



యు.యస్. పురుషోత్తము

కడప జిల్లా
ప్రొద్దుటూరు మండలం
ఉప్పరపల్లె యు.యస్.
పురుషోత్తము గారి
స్వగృహమునందు, వారి
80వ జన్మదిన ప్రార్థన

**కూడిక**

1-7-2009న రెవ.వి.పి.జోసఫ్ పాస్టరుగారు ప్రార్థనతో సభా ప్రారంభాయమైనది. వాక్యపఠన అనంతరం. సంఘపాస్టరు రెవ.కె.సి.జీవయ్యగారు వాక్య పరిచర్య చేసిరి. రెవ. కె.సాలున్ మోజెస్‌గారి ప్రార్థన ఆశీర్వాదములతో సభా ముగిసినది. ఈ కార్యక్రమమునకు గుంటూరు జిల్లా నరసరావుపేట సహో. బి.డా ప్రసాదరావు గారు హాజరైరి. జన్మదిన కేక్ కార్యక్రమము తరువాత అతిధులకు బంధుమిత్రులకు సంఘము అంతటికిని విందు భోజనము ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమము ఏ లోటు లేకుండా జయప్రదమైనందులకు మన రక్షకుడైన యేసయ్యకు నిండు వందనములు. ప్రార్థించిన మీకు, మా ప్రార్థన యోధులకు వందనములు. - యు.యస్. పురుషోత్తము

### •అక్టోబర్ గ.ను.క జవాబులు•

**అడ్డం ■**

1.మర్మము 2.మేపు 4.ఉల్లాస 7.నూతన 8.కరకు 9.తేనె 10.మెడకు 13.మంచినీరు 16.ఉదుకు 19.తైలము 20.యోవాబు 21.మరణ 23.కన్ను 24.రహస్యములు

**నిలువు ■**

1.మర్త్య 3.పుడకకు 4.ఉబుకు 5.సబ్బ 6.దినవెల్లు 7.నూనెతో 11.నేనే 12.ఘనము 13.మందులు 14.కార్నేలి 15.తుయతైర 17.పాము 18.వివాహము 22.హన్నా

క్రిస్మస్ కవిత

## లోక రక్షకుడు

శ్రీమతి.యం.నిర్మలా సుదీప్ రెడ్డి

సర్వశక్తిసంపూర్ణుడు..
లోకనాధులరక్షకుడు..
పరిపూర్ణ దివ్య తేజుడు..

ప్రభుయేసునాధుడు..
దివినుండి భువికరుదెంచె..
కన్య మరియ వర పుత్రుడు..

యూదా దేశపు బెత్లెహేము నందు..
పశువుల తొట్టిలోన..
ఉదయించె నాడు రాజాధి రాజు..

కోమల హృదయ దినకరుడు..
సర్వ లోకంబు నేలు ఘనతేజుడు..
విశ్వమంత యేలు యెహోవా సుతుడు..

పాపుల పాలిట ప్రాణ నాధుడు..
నరుల కోసం జన్మ మెత్తిన..
కాంతి మంతుడు..

సర్వ మహిమ సదయత యేసుడు..
నరుల యందున కరుణా దయాళుడు..
సర్వ శక్తి మహిమ గల దేవుడు..

సర్వజనాంగ దయా స్వభావుడు..
పరిశుద్ధాత్మ ప్రభు ఏసు నాధుడు..
ప్రాణనాధుడు ప్రియతముడు..

నిత్య జీవుడై నిలిచి పోయిన..
లోక రక్షకుడు..
జన్మదినంబు నేడు..
శుభం..శుభం..
క్రీస్తు జన్మదినం..
నేటి క్రిస్మస్ దినం..!!

వేదశ్రీ

రెవ.డా॥డా.వి డానియేల్

# క్రిస్మస్ 3 ప్రశ్నలు!



**క్రిస్మస్ అంటే క్రీస్తుకు పూజ (ఆరాధన) అని మనందరికి తెలుసు. క్రైస్తవులకే కాదు. విశ్వమానవాళికి అది శుభోత్సవం.**

అయితే, ప్రపంచ స్థాయిలో ప్రముఖంగా ప్రొటెస్టెంట్, రోమన్ కేథలిక్ సంఘాలు దాన్ని డిసెంబర్ 25న గంభీరంగా ఆచరిస్తారు. ఈస్టర్న్ ఆర్థోడాక్స్ (ప్రాచ్య సనాతన) సంఘాలు జనవరి 6న, ఆర్మేనియన్ సంఘం జనవరి 19న క్రిస్మసును ఆచరిస్తారు. ఈ బేధాలకు కారణం–క్రీస్తు జనన తేదీ ఇదమిద్ధంగా తెలియకపోవడమే. ఆదిమ సంఘంలో క్రిస్మసు ఆచరణ సూచనలు లేవు. ఐనా, ఒకటి మాత్రం తిరుగులేని వాస్తవం. క్రీస్తు శకానికి ముందే క్రీస్తు జన్మించాడు. ఆయన జన్మించాకనే ఆధునిక ప్రపంచ చరిత్ర రెండు బద్దలైంది. క్రీస్తుకు ముందు – క్రీస్తు శకం (సంవత్సరం సంఖ్య తరువాత . - efore hrist సంఖ్యకు ముందు A.D- Anno Domini – ప్రభువు సంవత్సరం) అని వాడడం ప్రపంచ సంస్కృతి అయింది. చరిత్ర ప్రకారం – యేసు పుట్టిన దినాల్లో – ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న రోమన్ చక్రవర్తి "సీజర్ అగస్టస్". చక్రవర్తి అగస్టస్ తన సామ్రాజ్య జనాభా లెక్కలు తీయాలని ఆజ్ఞాపించాడు. ఆ ఆజ్ఞ ప్రకారం ప్రజలందరు తమ తమ పట్టణములకు వెళ్ళాలి. కనుక గలిలీలోని నజరేతునుండి యూదయలోని బేత్లెహేముకు యోసేపు– నిండు చూలాలైన మరియతో వెళ్ళాడు. క్రీస్తు జననాన్ని గూర్చి 700 యేండ్లకు ముందే యెషయా అనే ప్రవక్త (9:1–7 11:1–5, మి.) మీకా – క్రీస్తు జన్మస్థలిని గూర్చి ( 5:1–4) ప్రవచించాడు. ఆ ప్రవచనాలు అక్షర రీతిగా నెరవేరినాయి. జనాభా లెక్కలో పేరు నమోదు కొరకై యోసేపు దంపతులు బేత్లెహేము వెళ్ళారు. అక్కడే ఆమె శిశువుకు జన్మనిచ్చింది. శిశువు పుట్టక ముందే నామకరణం జరిగింది. (మత్తయి 1:21, లూకా 1:30 3:21) క్రీస్తు జననాన్ని గురించి బైబిలు అందించే సూక్ష్మ వివరణ. **అయితే కాలం పరిపూర్ణమైనపుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు పుట్టి...లోబడినవాడాయెను.** గలతీ 4:4

మేధావులు చరిత్రకారులు, పండితులు సుదీర్ఘపరిశోధనల ఫలితంగా కాన్‌స్టంటైన్ పాలనలో (క్రీస్తుశకం 325లో) క్రిస్మస్ డిసెంబరు 25న ఆచరణ ఆరంభమైనట్టు చరిత్ర. చక్రవర్తి తల్లి, హెలీనా క్రీస్తు పుట్టిన స్థలంపై 'ది చర్చ్ ఆఫ్ నేటివిటి' అనే సుందర దేవాలయాన్ని కట్టించారు. దేవుని కృపవల్ల 1975 మార్చిలో ఈ దేవాలయాన్ని దర్శించే భాగ్యం నాకు ప్రాప్తించింది. సరే క్రిస్మస్‌ను గూర్చి అనేకమంది అడిగే మూడు ప్రశ్నలను పరిశీలిద్దాం.

## 1) ఇదెలాగు జరుగును?

మరియ పవిత్ర కన్య. ఆమె గర్భధారణ గురించి దేవదూత చెప్పినపుడు ఈ ప్రశ్న

అడిగింది. నేను పురుషుని ఎరుగని దాననే ఇదెలాగు జరుగును? (లూకా 1:34) ఈ ప్రశ్న అవిశ్వాసానికి ప్రతీక కాదు. మానవ ప్రకృతికి చెందిన సహజ సందేహం. దేవదూత జవాబు **"సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును. పరిశుద్ధాత్మ నీ మీదకి వచ్చును.. దేవుడు చెప్పిన ఏమాటయైన నిరర్థకము కానేరదు.** మరియ జవాబు **"ఇదిగో ప్రభువు దాసురాలను నీ మాట చొప్పున నాకు జరుగును గాక!".** మరియ విశ్వాస వికాసానికి, విధేయతకు, వినమ్రతకు తిరుగులేని ముద్ర ఈ ప్రతి స్పందన. సామాజికంగా మరియ యోసేపులు ఎన్నో విమర్శలను ఎదుర్కొని ఉంటారు. దేవుడే వారిని కాపాడాడు, బలపరచాడు.

వృద్ధురాలు శారా కూడా ఇలాగే ప్రశ్నిస్తే దేవుని జవాబు **"యెహోవాకు అసాధ్యమైనది ఏదైననున్నదా!"** (ఆది 18:10-14). ఫరోతో మాట్లాడమని దేవుడు ఆజ్ఞాపిస్తే మోషే '.....నేను మాట నేర్పరిని కాను.. నోటి మాంద్యము, నాలుక మాంద్యము గలవాడను'' అన్నాడు. అందుకు దేవుడు - **'మానవునికి నోరిచ్చిన వాడెవడు?.... నీ నోటికి తోడైయుండును.. నీకు బోధించెదను'** అన్నాడు. నిర్గమ 4.10-12. బాలుడైన యిర్మీయాను దేవుడు తన సేవకు పిలువగా అతడన్నాడు. '... నేను బాలుడనే, మాటలాడుటకు నాకు శక్తి చాలదు' అన్నాడు. దేవుని జవాబు - **'నీవు పోవలెను... చెప్పవలెను.. నీకు తోడైయున్నాను'.** యిర్మీయా 1. 4-7. **'నీ నోరు నాది'** అని దైవాజ్ఞ బలం.

గిద్యోనుతో దేవదూత - **'బలము తెచ్చుకొని వెళ్లి..... ఇశ్రాయేలును రక్షింపుము'** అని ఆజ్ఞాపించగా గిద్యోను - 'నేను దేని సహాయము చేత.. రక్షింపగలను? నాకుటుంబము మనష్షే గోత్రములో ఎన్నిక లేనిదే... నేను కనిష్ఠుడను అనగా యెహోవా -**'అయిన నేమి? నేను నీకు తోడైయుందును'** అని అభయమిచ్చాడు. న్యాయా. 6.14-16. దేవదూత మరియతో -**'ప్రభువు నీకు తోడైయున్నాడు'** అన్నాడు. లూకా 1.28. యాజకుడైన జెకర్యాకు కూడ ఇలాంటి అనుభవమే కలిగింది. లూకా 1.10 - 20. యిర్మీయా ఇలా ప్రార్థించాడు. **యెహోవా ప్రభువా సైన్యములకధిపతియని పేరు వహించువాడా, శూరుడా, మహాదేవా...నీకు అసాధ్యమైన దేదియు లేదు.** (32.17) **'నమ్ముట నీవలననైతే, నమ్ము వానికి సమస్తమును సాధ్యమే.'** మార్కు 9.23. అదే సంతస క్రిస్మస్!

## 2. క్రీస్తు ఎక్కడ పుట్టును?

క్రీస్తు పుట్టినపుడు తూర్పు దేశజ్ఞానులు రాజైన హేరోదును -'యూదులరాజుగా పుట్టిన వాడెక్కడనున్నాడు?' అని ప్రశ్నిస్తే హేరోదుకు, అతని ప్రజలకు 'కలవరం' సహజమే. రాజు జవాబు చెప్పలేక శాస్త్రులను పిలిపించి అడిగిన ప్రశ్నే ఈ రెండవ ప్రశ్న. శాస్త్రులు జవాబు విన్న హేరోదుకు, కలవరం చివరకు తన తొందరపాటు నిర్ణయం 'శిశుహత్య'. మత్తయి 2.1-16. తానున్న యెరూషలేముకు వాయువ్యంగా ఐదుమైళ్ల దూరంలోవున్న బెత్లెహేంకు తానే వెళ్లి గాని గూఢాచారులనో, లేక సైన్యాన్నో పంపి నిగ్గుతేల్చుకోగల హేరోదు రాజు - అహంభావానికి, అవిశ్వాసానికి, అవివేకానికి, అకృత్యాలకు మారుపేరు. మరి - నేడు విశ్వాసులమని చెప్పుకుంటున్న మనం - 'క్రీస్తు మా సంఘంలో - మా గృహంలో, మా హృదయంలో పుట్టాడు' అని చెప్ప గలమా? నాటి గొర్రెల కాపరుల్లా ఆయనను ప్రచురము చేయగలమా? జ్ఞానులవలె ఆ శిశువుకు **సాగిలపడి** జీవితాలను ఆయనకు పునరంకితం చేయగలమా? **పరివర్తనతో మరియొక మార్గంలో** పయనించ గలమా?

## 3. క్రీస్తు ఎందుకు పుట్టాడు?

దీనికి జవాబు నేను చెప్పడం కంటే ఎవరికి వారే చెప్పుకోవాలి. తెలియకపోతే, జవాబు కావాలంటే ఈ బైబిలు భాగాలను ఓపికగా చదవాలి, చదవక పోతే జవాబు దొరకదు. ఆది 3.15, కీర్తన 85.6, యెషయా 9.6,7, 59.10, 16 లూకా 4.17, 19, 43 యోహాను 3.16, 1 యోహాను 4.2-10, మొ॥ ధృవీకృత ఉల్లేఖనాలు ఇంకా ఎన్నో వున్నాయి. అవన్నీ చారిత్రకంగా నిర్ధారితాలే! నా మట్టుకు నేను చెప్పగల జవాబు ఇదే - **క్రీస్తు, ఘోరపాపినైన నా కోసం, నావంటి మానవులందరి కోసం జన్మించాడు.** నేనేమైయున్నానో, అది దైవకృప. ఏమి కానైయున్నానో ఆయన కృపవల్లనే అవుతాను. ఆమెన్!

**ఇదే - క్రిస్మస్ ఆచరణలో మనం ఆస్వాదించే అసలైన అమృతానందం!!!**

బాలల స్పందన

పి.సురేశ్

# క్రిస్మస్ బహుమతులు



**బాలలూ, క్రిస్మస్ వస్తోందంటే మనకెంతో సంతోషం కదా! కొత్త డ్రెస్‌లు, మంచి వంటలు, క్రిస్మస్ షోలు, బొమ్మలు ఎన్నో! అయితే క్రిస్మస్‌కు ఇవేమి లేని బాలలు చాలా మంది ఉంటారు. బైబిల్లో క్రిస్మస్ తాత, క్రిస్మస్ ట్రీ గురించి లేదు గాని మంచి కథలు వీటి గురించి ఉన్నాయి. క్రిస్మస్ తాతలా మనం అవసరతలో ఉన్న వారికి సాయం చేయాలి. కొందరు అవసరతలో ఉన్న వారి ఇంటికి దగ్గరలో ఏదైనా చెట్టుకు ఆ బహుమతులు కట్టి వెళ్ళిపోతుంటారు. మనం కుడా అలా చేద్దాం! సరేనా? అవసరతలో ఉన్న విమల అనే పాపకు క్రిస్మస్ ఎలాఆనందం నింపబడుందో చూద్దాం!**

**ఎముకలు** కొరికే చలిలో నడవలేక నడుస్తూ ముందుకు వెళుతుంది విమల. తలపై పుల్లల మూట పెద్దది కాకపోయినా 9 సం॥రాల వయసున్న తను మోయలేనంత పెద్దదే ఉంది. మరి కొంచెం దూరం నడుస్తే ఇల్లు వచ్చేస్తుంది. ఇంట్లో అమ్మ ఎదురు చూస్తూ ఉంటుంది. తెల్లవారితే క్రిస్మస్ పండుగ. ఇంట్లో పండుగ ప్రత్యేక వంటలు చేయడానికి ఏమి లేవు సరికదా! క్రిస్మస్ రోజు తినడానికి రోజుచేసే భోజనం కుడా లేదు. ఇంట్లో ఒక్క పైసా కుడా లేవు. విమల అమ్మకు ఆరోగ్యం బాగోలేక పనికి వెళ్ళి ఐదు రోజులయింది. ఇంత చిన్న వయసులో ఈ చిన్నపాప విమలకు ఎన్ని ఆలోచనలో! కారణం రోజు ఇంట్లో ఎదుర్కొంటున్న పరిస్థితులు, అనుభవాలు.

గడచిన సంవత్సరం క్రిస్మస్ రోజుకు ముందు రాత్రి తను అమ్మ పడుకుని ఉన్నపుడు ఎవరో కిటికీలోనుండి ఏదో విసిరి వేశారు. ఆ శబ్ధనికి తల్లితో పాటు తనుకూడా లేచింది. ఏమిటో అని చూస్తే ఒక పెద్ద సంచి ఉంది. అది తెరచి చూస్తే కొత్త బట్టలు, చాక్లెట్లు, ఇంకా బొమ్మలు ఉన్నాయి. గబగబా బయటకు వెళ్ళి చూస్తే దూరంగా ఎవరో ఒక ముసలితాత పెద్ద మూట మోసుకుంటూ వెళ్ళిపోతున్నారు. తను క్రిస్మస్ రోజు ఆ బట్టలు వేసుకొని సంతోషంతో ఆ తాతకు మనసులో తెలియని బాషలో బోలెడన్ని కృతజ్ఞతలు చెప్పుకొంది. సంవత్సరం అయిపోయింది ఆ క్రిస్మస్ తాత మళ్ళీ కనబడతాడేమో అని చూసింది కాని కనబడలేదు. ఇలా ఆలోచిస్తూ నడుస్తుండగానే కొండ చివరలో ఉన్న విమల ఇల్లు రానే వచ్చింది.

**"విమలా! ఎంతదూరం వెళ్ళావమ్మా? ఇంత ఆలస్యం అయింది"** అంది విమలను చూడగానే విమల తల్లి.



**“కొంచెం దూరమే వెళ్ళానమ్మా! పూలు ఏరేసరికి కొంచె ఆలస్యమయింది”** అంది విమల. **“వండు కొవడానికి ఇంట్లో ఒక్క గింజకూడ లేదు! ఇంకా పూలు ఎందుకమ్మా”** అంది విమల తల్లి.

**“అమ్మా! నీకో సంగతి చెప్పాలి”** అంది విమల ఆశ్చర్యంగా ముఖం పెట్టి. “ఏమిటి విమలా అది?'' అంది. నేను పూలు ఏరుకుంటుంటే అక్కడ ఒక చెట్టుకు కొన్ని రంగు రంగుల బాక్సులు కట్టి ఉన్నాయి. అని తన సంచిలోనుండి కొన్ని చిన్న ‘గిఫ్ట్ బాక్సులు’ తీసి తన తల్లికి చూపింది. రంగు రంగుల కాగితాలతో అలంకరించబడిన బహుమతులులాగా ఉన్నాయి. అవి ఏమిటో అర్థం కాలేదు విమల తల్లికి. “ఆ చెట్టుకు దగ్గరలో ఎవరైన ఇల్లు ఉందా” అని అడిగింది విమలను. “లేదమ్మా” అంది విమల. విమల వాటిలో ఒక బాక్సు తీసుకొని దానిని తెరచింది. ఆశ్చర్యం అందులో చాక్లేట్లు ఉన్నాయి. విమల ముఖం సంతోషంతో నిండిపోయింది. గబగబా మరో బాక్సు తీసుకొని తెరచింది. ఇంకా ఆశ్చర్యం. అందులో కొంత డబ్బు ఉంది. ఇలా ప్రతి బాక్సును తెరచి చూసింది. ఇంకా బొమ్మలు, బైబిలు వాగ్ధానాలు ఉన్నాయి.

అవసరతలో ఉన్న విమలను జ్ఞాపకం పెట్టుకొని, పోయిన సంవత్సరం క్రిస్మస్‌కు క్రిస్మస్ తాతలా, ఈ సం॥ క్రిస్మస్ చెట్టుకు బహుమతులు కట్టి విమలకు సాయం చేశారు.

యేసయ్య ప్రేమను ఎవరైతే అనుభవిస్తారో, యేసయ్య ఆజ్ఞలను పాటించే వారు అవసరతలో ఉన్న వారికి సాయపడతారు. క్రిస్మసు శుభ సమయం లో తమ ఇరుగుపొరుగు వారిని ప్రేమిస్తారు.

బాలలు, మీరు యేసయ్య పిల్లలు కదా! అవసరతలో ఉన్న వారికి ఈ క్రిస్మస్‌కు మనం కూడా సాయం చేద్దామా!

## అక్టోబర్ నెల గ. ను. క ఆల్ కరెక్టు రాసిన వారి పేర్లు

హెచ్.సరళమ్మ – గిద్దలూరు, జె.వినయకుమారి – కొలకలూరు, మెరీల లారన్స్ – కాకినాడ, జి.యస్.సునీతరావు – బద్వేల్, జి.కె.యల్.సునీతరావు, జి.కె.యల్.సుగుణమ్మ – బద్వేల్, యన్.సత్యనారాయణ – వైజగ్, బి.శాంతకుమారి – కడప, కె.కమలమ్మ – హన్మకొండ, ఆర్.కె.జయమ్మ లాబాను – గుంతకల్లు, బి.అనీమేరి – హైదరాబాదు, యమ్.ఘనీల శాంతకుమార్ – హన్మకొండ, యమ్.మేరీ – విశాఖపట్నం, జి.శారాజోసఫ్ – జమ్మలమడుగు, బి.కృపానందం – నరసాపురం, టి.షెకీనా అరుణ – తడ, వై.మాణిక్యం – కంచికచర్ల, కె.శెశీల్య, వై.ఎస్తేరమ్మ – కంచికచర్ల, బి.కెంపురత్నకుమారి – హన్మకొండ, యల్.సుంపోనియా – ఖమ్మం, హెచ్.ఫ్లోరనలమ్మ – చిన్నదోర్నాల, టి.శోభారాణి – హన్మకొండ, మార్తా యేసుదాస్ – జమ్మలమడుగు, యస్.దేవమణి – ఎమ్మిగనూరు, సునందా యేసుపాదం – మదనపల్లి, వి.యల్.ప్రసూనాంబ – గుంటుపల్లి, యం.సువర్ణరత్నం – కంచికచర్ల, కె.పి.రామన్న – పాణ్యం, జె.శ్యామల – గుంటూరు, కె.విమల – హైదరాబాదు, డా.శామ్యూల్ – మంగుళూరు, సుశీలమ్మమనోహర్ రాజు – నంద్యాల, యన్.యస్.యస్.పాల్ – భీమవరం, రవణమ్మసోమయ్య – 372, యం.రత్నకుమారి,బి.మణిజయప్రకాష్ – అమ్మిరెడ్డిగూడెం, మనిత ప్రభాకర్ – నంద్యాల, యస్.చంద్రప్రభ – సింగరాయకొండ, యం.సి.మనోహరమ్మ – రామచంద్రనగర్, జి.స్వర్ణలత – కడప, యస్.జాషువామాథ్యూస్ – ఒంగోలు.

**ఒక్క తప్పు వ్రాసిన వారిపేర్లు :** యం.నిర్మలాసుదీప్‌రెడ్డి – కొండపల్లి, డా.సుందరరాజన్ – కుప్పం, కె.వినీల – కొత్తవలస, జేన్‌ఆనంద్ – డోన్, జి.దెబోరా – కొత్తూరు, కె.కృపానందం – చెన్నై, జి.నిర్మలదేవదానం – హైదరాబాదు, టి.సువర్ణమ్మ – కడప, ఫెయిత్‌రాజమణి – మైలవరం, వై.మరియమ్మ – చెన్నై.



పాస్టర్. పి. యస్. బాబు

# పండుగ చేద్దాం రండి!



**క్రిస్మస్ తార నీ యింటిపై తళుక్కుమంటే!**
**క్రిస్మస్ పండుగకు నీలో ఉన్న క్రీస్తు కనబడుతే!**
**క్రిస్మస్ పండుగ దండుగ కాకుండా నీవు చేసుకొన్నట్టే!**

ప్రపంచంలో చాల మంది చేసుకొనే పండుగ క్రిస్మస్. క్రీస్తును వ్యక్తిగతంగా ఎరుగకపోయినా చాలామంది ఒక మహవ్యక్తి పుట్టినరోజు చేయ్యాలనో, మా తాతలు, తండ్రులు క్రైస్తవులు కాబట్టి నేను ఈ పండుగ చేస్తానని చేసేవారు. ఇలా చాలమంది ఈ క్రిస్మస్‌పండుగను చేస్తుంటారు. మరికొందరు మనుష్యుల దగ్గర డాంబికంకోసం, రాజకీయలబ్ధికోసం ఈ క్రిస్మస్ పండుగను చేసేవారు ఉన్నారు. మరికొందరికి ఒక ప్రత్యేకమైన కారణం లేదు గాని 'పండుగ' వచ్చింది కాబట్టి ఆ రోజుని ప్రత్యేకించి తెల్లవారు జామునుండు రాత్రివరకు ఎంత సందడి చెయ్యగలరో అంత చేసి అలసి పోతుంటారు. మరి నీవు ఈ క్రిస్మస్ పండుగ ఎందుకు చేస్తున్నావు? ఒక్కసారి ఆలోచించు!

## క్రిస్మస్

ఒక క్రైస్తవుడుగా ఈ క్రిస్మస్ పండుగలో క్రీస్తును గురించి మనం ధ్యానం చేయాలి. క్రిస్మస్ అంటే ఏమిటి అని విచారిస్తే సాధారణంగా యేసుక్రీస్తు పుట్టిన రోజు అని చెబుతాము. కాబట్టి ఒక కేక్ తీసుకొచ్చి దానిని మన ఇంటివారితో, స్నేహితులతో కలిసి కట్ చేసి 'హ్యాపి క్రిస్మస్' అంటుంటాము. ఇంకేం చేయాలి అంటే ఇంకా ఏదేదో చెబుతాము, చేసి చూపిస్తాం. బైబిల్‌ను మనం పరిశీలిస్తే మొట్టమొదటి (క్రిస్మస్) యేసు పుట్టిన సందర్భాన్ని అక్కడ ఎలా పండుగ చేసుకున్నారో చూడండి.

## పరలోకపు కబురు

గొర్రెల కాపరులకు పరలోకం నుండి పండుగ కబురు వచ్చింది. మహా సంతోషకరమైన సువర్తమానము అని చెప్పింది దూత. కాపరుల దగ్గరకు పరలోక సైన్యసమూహము వచ్చి, దేవునికి స్తోత్రము చేశారు(లూకా 2:14,15). అనుకోని గొప్ప పండుగ కాపరుల దగ్గరకు వచ్చింది. సంతోషాన్ని

నింపింది. నీవు చేసే పండుగ నీ దగ్గరకు కేలండర్‌లో తారీఖును చూడగా వచ్చిందా! లేదా దేవుని యొద్దనుండి వచ్చిన రక్షణ నీలోనికి వచ్చి పండుగ తెచ్చిందా!

### క్రిస్మస్ తార

యేసుక్రీస్తు పుట్టిన ఆ రోజున గగనాన తళుక్కుమందొక గొప్పతార. ఇదే నిజమైన గొప్ప పండుగ రోజు అని లేఖన శోధనలో గ్రహించి, దూరదేశము నుండి జ్ఞానులు వచ్చి ఆ నక్షత్రం వెలుగు దారిన నడచి యేసు ఉన్న ఇంటిని చేరుకొని ఆయనను పూజించారు. పండుగ రోజు క్రీస్తుపుట్టడం కాదు యేసుక్రీస్తు పుట్టాడు కాబట్టి ఆ రోజున పండుగ పుట్టింది. పరలోకసైన్యము, కాపరులు, ఆకాశంలో తారలు, జ్ఞానులు క్రీస్తుపుట్టిన పండుగకు సాక్షులు. ఆకాశాన ఉన్న తార జ్ఞానులకు యేసు ఉన్న ఇంటిని చూపించింది. మరి ఈ క్రిస్మస్‌పండుగ రోజు నీ యింటిపై నీవు పెట్టిన నక్షత్రం నీ యింటిలో యేసయ్యను చూపిస్తుందా! నీ యింటిలో యేసు కనబడక, యేసు ఉన్న మరో ఇంటిని చూపిస్తుందా! అలా అయితే అప్పుడు నీకు డబ్బు దండుగ తప్ప పండుగ నీకు లేనట్టే.

### క్రీస్తుతో క్రిస్మస్

యేసుక్రీస్తు పుట్టిన రోజున దూతచే ఆహ్వానించబడ్డ కాపరులు, తారచే నడిపించబడ్డ జ్ఞానులు వచ్చి యేసును కనుగొన్నారు, ఆయనను దర్శించి ఆయనకు పూజలు చేశారు. సంతోషించారు. క్రిస్మస్ పండుగకు నీ యింటికి ఆహ్వానించబడినవారు, నీ యింటికి వచ్చినవారు నీ యింటిలో యేసును కనుగొనగలరా! కేవలము విందు భోజనాలు, అలంకరణలు మాత్రమే మనము చూపించి ఇదే క్రిస్మస్ అంటున్నామా! అది క్రీస్తులేని క్రిస్మస్ అవుతుంది. మీ ఇంటికి వచ్చిన వారికి యేసును చూపించండి. యేసు మీకు ఇచ్చిన రక్షణానందము వారికి పంచి ఇవ్వండి. ఆయనను కొనియాడ నివ్వండి. మిమ్మల్ని కాదు. మీ ఆతిథ్యాన్ని కాదు, మీ హోదాను కాదు. మీ ఇంటిలో యేసు ఉన్నాడు కాబట్టి ఇవన్నీ నీవు పెట్టుకుంటే పెట్టుకోవచ్చు, చేసినంత సందడి నీవు చేసుకోవచ్చు. ఇవన్నీ ఉన్నాయి కాబట్టి, సందడి ఎక్కువగా చేశావు కాబట్టి యేసుకూడా ఉన్నాడు' అనుకొని మోసపోవద్దు. క్రిస్మస్ పండుగ చేస్తావు కాబట్టి క్రీస్తు నీలో, నీ యింటిలో ఉండి తీరతాడు అనుకోవద్దు, క్రీస్తు నీలో ఉన్నాడు అంటేనే నీకు నీ యింటికి క్రిస్మస్ పండుగ.

### నీలో క్రీస్తును చూపించు

మరి కొంతమంది క్రిస్మస్ పండుగకు అంతా బయటపెడతారు. డబ్బు, నగలు, నూతన వస్త్రాలు, కాని వారిలో ఉన్న యేసును మాత్రం బయటకు రానివ్వరు. ఆయన లక్షణాలు వారిలో కనబడనివ్వరు. యేసుక్రీస్తు పుట్టాడని ప్రపంచం మొత్తానికి తెలుసు. మళ్ళీ అదే సంగతి మనం చరిత్ర చెప్పాలని, చూపాలని ప్రయత్నం చేస్తాము. కానీ యేసయ్య నీలో పుట్టిన సంగతి చెప్పాలి. చరిత్రలో క్రీస్తును కాదు. పుస్తకాల్లో ఉన్న యేసయ్యను కాదు. నీలో ఉన్న యేసయ్యను చూపాలి. ఈ క్రిస్మస్ పండుగను క్రీస్తును కలిగి చేసుకుందాము. అనేకమందికి మనలో ఉన్న క్రీస్తును, ఆయన స్వభావాన్ని చూపించే విధంగా ఆచరిద్దాము. మన రక్షణ అనేకమందికి పంచిపెట్టేటట్లుగా ఈ క్రిస్మస్ పండుగను జరుపుకుందాం. ఆమెన్!!!

**చందా దారులకు మనవి**

**- మీరు యం. ఓ పంపేటప్పుడు మీ అడ్రసు వివరంగా రాయండి. మీ పేరు, ఇంటి నెంబరు, వీధి పేరు, ఊరిపేరు, జిల్లా, పిన్ కోడ్ నంబరు తప్పక వేయండి. మీ ఫోన్ నంబరు కూడా రాయండి. చాలామంది స్పందనపత్రికలు పోస్టులో తిరిగి వెనకకు వస్తున్నాయి.**

**- రెన్యూ చేసుకునే చందా దారులకు, కానుకలు పంపే చందా దారులకు ప్రత్యేక మనవి. దయచేసి మీ అడ్రసుమీద ఉన్న మీ సీరియల్ నంబరు రాయటం వలన ఆఫీసు పనిలో మాకెంతో సులువవుతుంది. కొన్ని సార్లు స్పందన ఒకరి పేరు మీద వస్తుంది. కుటుంబ సభ్యులెవరో వారి పేరు మీద చందా పంపిస్తారు. ఆ పేరు మా లిస్టులో ఉండదు కాబట్టి కొత్త చందాదారులని మరో స్పందన పంపిస్తాము. మీకు రెండు పత్రికలు అందుతాయి. మీ కోడ్ నంబరు రాయటం వలన విలువైన సమయం, డబ్బు వృదాకాకుండా ఉంటాయి. దయతో సహకరించ గలరు.**



డా॥ యేసూరి ఆశీర్వాదం

# కుమారుడు



**ఆకాశమున కెక్కి మరల దిగినవాడెవడు? తన పిడికిళ్ళతో గాలిని పట్టుకున్న వాడెవడు? బట్టలో నీళ్ళు మూట కట్టిన వాడెవడు? భూమి యొక్క దిక్కులన్నిటిని స్థాపించినవాడెవడు? ఆయన పేరేమో, ఆయన కుమారుని పేరేమో నీకు తెలిసియున్నదా? సామెతలు 30:4**

ప్రియపాఠక సహోదరులందరికి
క్రిస్మస్ శుభాకాంక్షలు.

## దైవభక్తిని గూర్చిన గొప్ప మర్మము

ఆయన(దేవుడు) సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయమున నీతిపరుడు అని తీర్పునొందాడు. దేవదూతలకు కనబడ్డాడు. రక్షకుడని జనములలో ప్రకటింపబడెను. లోకమందు నమ్మబడెను. ఆరోహణుడై తేజోమయుడయ్యెను.

## యెషయా ప్రవచన నెరవేర్పు

కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలని పేరు పెట్టును. ఇది ప్రవచనము ఆమె యొక కుమారుని కనును. తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును. గనుక ఈయనకు యేసు అను పేరు పెట్టుదువని ప్రభువు దూత స్వప్నమందు యోసేపునకు ప్రత్యక్షమై చెప్పింది. క్రీస్తుకు పూర్వం దీర్ఘదర్శి, ప్రవక్తయైన యెషయాద్వారా పలికిన మాట నెరవేరునట్లుగా ఇందంతయు జరిగింది. ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడు ( God is with us)(మనకు తోడైయున్న దేవుడు) అని అర్థము.

ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహించబడెను. (For unto us a son is gi en ) కుమారుని ముద్దుపెట్టుకొనుడి. లేనియెడల ఆయన కోపించును.

## యేసుక్రీస్తు – జ్యేష్ఠకుమారుడు

1. అబ్రాహాము కుమారుడు
2. దావీదు కుమారుడు
3. దేవుని కుమారుడు
4. మనుష్యకుమారుడు
5. జనితైక కుమారుడు
6. అద్వితీయ కుమారుడు
7. ఏకైక కుమారుడు
8. యేసేపు కుమారుడు
9. మరియ కుమారుడు
10. ప్రియ కుమారుడు
11. పెండ్లి కుమారుడు
12. సొంత కుమారుడు

## స్త్రీ సంతానము

నీకును, స్త్రీకిని, నీ సంతానమునకును – ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదనని దేవుడు సర్పమును శపించెను. మనప్రభువైన యేసు స్త్రీ సంతానము (మనమందరము పురుష సంతానము.) క్రీస్తు – కన్య గర్భసంజాతుడు. దేవునికి జనన మరణములుండవు. అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన

కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు పుట్టెను.

### అబ్రాహాము సంతానము

అబ్రాహామునకును, అతని సంతానమునకను వాగ్ధానములు చేయబడ్డాయి. ఆయన అనేకులను గూర్చి అన్నట్టు - సంతానములకును అని చెప్పక, ఒకని గూర్చి అన్నట్టే నీ సంతానమునకును అన్నాడు. ఆ సంతానము క్రీస్తు. ఆయన ఎంత మాత్రమును దేవదూతల స్వభావమును దొరించుకొనక అబ్రాహాము సంతాన స్వభావమును దొరించుకొనియున్నాడు.

### దేవుని మహిమయొక్క తేజస్సు

పూర్వకాలమందు నానా సమయములలోను, నానావిధములు గాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియ మించెను. ఆయన ద్వారా ప్రపంచము లను నిర్మించెను. ఆయన (యేసు) దేవుని మహిమయొక్క తేజస్సు (ప్రతిబింబము) ను, ఆయన తత్వము యొక్క మూర్తి మంతమునైయుండెను.

### జ్యేష్ట కుమారుడు, సొంతకుమారుడు

తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు దేవుడు ఎవరిని ముందుగా ఎరిగెనో వారు తన కుమారునితో సారూప్యము గలవారగు టకు వారిని ముందుగా నిర్ణయించెను.

తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మనందరికొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?

### వంశావళి

అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావళి అని మత్తయి తన సువార్త ప్రారంభములో వ్రాసాడు. 1:1:16, లూకా 3:24-38 లోకూడా ఉంది. అతడు (షాలోము రాజు) తండ్రిలేని వాడును, తల్లిలేనివాడును, వంశావళి లేనివాడును, జీవిత కాలమునకు ఆదియైనను, జీవనమునకు అంతమై నను లేనివాడై యుండి దేవుని కుమారుని పోలియున్నాడు.

### అద్వితీయ కుమారుడు

ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. ఈ లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని, లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకము లోనికి పంపలేదు.

### విమోచన, పాపక్షమాపణ

ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్కరాజ్యనివాసులనుగా చేసెను. ఆ కుమారుని యందు మనకు విమోచనము అనగా పాపక్షమాపణ కలుగుచున్నది.

### అదృశ్య దేవుని స్వరూపి

ఆయన (యేసు) అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు. సర్వమును ఆయన యందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటే ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు.

### దాసుడు - రిక్తుడు - మనుష్యుడు

ఆయన(యేసు) దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును దొరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడెను. కుమారుడు అనగా "కుతిలుతాన్‌మారయతీతి ఇతిః కుమారహ". 'కు' అనగా చెడు, పాపము, పాపమును పరిహరించువాడు, పాపము క్షమించువాడు పాపము లేనివాడు, కుమారుని పుత్రుడు అందురు. పుత్రుడనగా "పునామ్నో హో ఇతిఃపుత్రః (పున్నామ నరకమునుండి తప్పించు వాడు.) "అపుత్రస్య గతిర్నాస్తి స్వర్గోనైవచ", (పుత్రులు లేనివానికి గతులు లేవు. స్వర్గములేదు) మన పుత్రులు, కుమారులు నరకము నుండి తప్పించ లేరు సుమా. ఈ యేసే కుమారుడు. ఆయన ద్వారానే మనకు మోక్షం

### ముగింపు

కోతకాలము గతించెను, గ్రీష్మ కాలము జరిగిపోయెను. అయినను మనము రక్షణ నొందకయే యున్నాము అందురు. (యిర్మి 8:20) నేడే రక్షణదినం. ప్రభువు త్వరగా వచ్చును. పండుగసందడి కాదుగాని ఆయన రాకకై సిద్ధపడాలి.

# క్రిస్మస్ క్లుప్త ప్రసంగాలు



## నెరవేరిన ఏడు గొప్ప ప్రవచనాలు

1)యెషయా 7:14 - **ఇమ్మానుయేలు** -మత్తయి 1:1-17
2)మీకా 5:2 - **బెత్లెహేము** - మత్తయి 2:6
3)హోషెయా 11:1 - **ఐగుప్తు** - మత్తయి 2:15
4)యిర్మీయా 31:15 - **రామా** - మత్తయి 2:10
5) **నజరేతు** - మత్తయి 2:23
6)యెషయా 40:3,4 - **అరణ్యం** - మత్తయి 3:3
7)యెషయా 9:1,2 - **గలిలయ** - మత్తయి 4:14,16

## యేసుక్రీస్తు వంశావళిలోని ఐదుగురు స్త్రీలు

పాపసహితునిలో నుండి పాపరహితుని ప్రభువే చేయగలడు. యోబు 14:4

1) మత్తయి 1:3 **తామారు** ఆదికాండము 38:15
2) మత్తయి 1:5 **రాహాబు** యెహోషువ 2:1
3) మత్తయి 1:5 **రూతు** రూతు 4:10,17
4) మత్తయి 1:6 **బత్షెబ** 2సమూయేలు 11:3,4
5) మత్తయి 1:16 **మరియ** లూకా 1:28,38,48

## ఆశ్చర్యకరుని ఆశ్చర్యమైన పేర్లు

**యెషయా 9:6**

1) **ఆశ్చర్యకరుడైన వ్యక్తి**
"శిశువు పుట్టెను"- **మనుష్యకుమారుడు**
"కుమారుడు అనుగ్రహించబడెను"- **దేవ కుమారుడు**
"రాజ్యము" - **దావీదు కుమారుడు**
2) **ఆశ్చర్యమైన జననం** - మత్తయి 1:23
3) **ఆశ్చర్యకరుడైన బోధకుడు** - యోహాను 7:46,47
4) **ఆశ్చర్యకరుడైన ఆలోచనకర్త** - యెషయా 9:6
5) **ఆశ్చర్య కార్యాలు** - అ.కార్య. 2:22 10:38
6) **ఆశ్చర్యమైన ప్రేమ** - యోహాను 15:13
7) **ఆశ్చర్యకరమైన పునరుత్థానం**-లూకా 24:22-24

## ఆ శిశువు

**ఈ మాట మత్తయి రెండో అధ్యా.లో 9 సార్లు కన్పిస్తుంది. (యెషయా.9:6తో పోల్చి చూడండి)**

1) ప్రవక్తల ద్వారా చెప్పబడిన **శిశువు** - వ. 8
2) జ్ఞానులు కనుగొన్న **శిశువు** - వ.9
3) పూజకు యోగ్యుడైన **శిశువు** - వ.11
4) దేవదూతలు కాపాడిన **శిశువు** - వ. 13
5) సైతాను సంహరింపగోరిన **శిశువు** - వ.13
6) రాత్రి ప్రయాణానికి కారణమైన **శిశువు** వ.14
7) దైవిక ప్రణాళికకు కేంద్రమైన **శిశువు** - వ.20,21

## రక్షణ పాటలు

1) **వ్యక్తిగత రక్షణ** - '
'నా రక్షకుడైన" <u>మరియ పాట.</u> లూకా 1:48
2) **జాతీయ రక్షణ** - "మన కొరకు రక్షణ శృంగము" <u>జకర్యా పాట.</u> లూకా 1:67-79
3) **ప్రజలందరికి రక్షణ** - "ప్రజలందరికి...రక్షకుడు మీ కొరకు" <u>దేవదూతల పాట.</u> లూకా 2:10-12
4) **యూదులకు, అన్యులకు రక్షణ** - "అన్యజనులకు... నీ ప్రజలైన ఇశ్రాయేలుకు... సిద్ధపరచిన నీ రక్షణ" <u>సుమెయోను పాట.</u> లూకా2:29-32

## యూదుల రాజు - మత్తయి 2:2

**యేసు జన్మతోనే రారాజు**

1) **నియమింపబడిన రాజు** - మీకా 5:2
2) **అభిషేకించబడిన రాజు** - హెబ్రీ 1:8.9
3) **హేళన చేయబడిన రాజు** - యోహాను 19:1-3
4) **ఆరోహణుడైన రాజు** - అ.కార్యములు 5:30-32
5) **విజయుడైన రారాజు** - ప్రక19:11-16, పిలిప్పీ 2:9:11



# వివాహవేదిక

## వరుని కోసం...

1) 24 సం॥రాల వయసూ 5'2" అడుగూ ఎత్తు కలిగి . om చేసిన విశ్వాసియైన యువతికి 28–30 సం॥ లోపు, 5'6 ఎత్తు కలిగి గ్రాడ్యుయేషన్ చేసిన విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు – 9948250071 **(SVV-M-244)**

2) 24 సం॥రాల వయసూ 5'2" అడుగూ ఎత్తు కలిగి . .A చదివిన విశ్వాసియైన యువతికి 30 సం॥ వయసూ, 5'6" ఎత్తు కలిగి ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం కలిగిన విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు – 9492884394, 0866–2822142 **(SVV-M-245)**

3) 30 సం॥రాల వయసూ 5'7" అడుగూ ఎత్తు కలిగి . .A చేసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు( . .S ) బెంగళూరులో ఉద్యోగం చేస్తున్న విశ్వాసియైన యువతికి 31–36 లోపు వయసూ కలిగి, 5'8" ఎత్తు కలిగి . .A, or . .A, . ech, . ech చేసిన విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు – 09490429420 **(SVV-M-246)**

4) 24 సం॥రాల వయసూ 5'4" అడుగూ ఎత్తు కలిగి 10 2 చేసిన విశ్వాసియైన యువతికి 30 లోపు వయసూ కలిగి, 5'6" ఎత్తు కలిగి ఏదైన డిగ్రీ చేసి, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు – 9701710709 **(SVV-M-248)**

5) 28 సం॥రాల వయసూ 5'8" అడుగూ ఎత్తు కలిగి . .A, . .A చేసి S వైజాగ్‌లో పని చేస్తున్న విశ్వాసియైన యువతికి తగిన వయసూ, 5'10" ఎత్తు కలిగి . ech .S edicine ngineer i il Ser ices చేసి, వైజాగ్‌లో ఉద్యోగం చేస్తున విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు – 9490113300 **(SVV-M-249)**

## వధువు కోసం...

1) 30 సం॥రాల వయసూ, 5.7 ఎత్తు కలిగి . .A చేసి are ospital లో Ast. anager గా పనిచేస్తున్న విశ్వాసియైన వరునికి 27–29 సం॥వయసూ, 5'3–5'6 ఎత్తుగలిగి . .A, . .A, .Sc చేసిన విశ్వాసియైన వధువు కావలెను. ఫోన్ నెం. 9290510066, 08656–243172 రెఫరెన్సు నంబరు – **(SVV-F-611)**

2) 30 సం॥రాల వయసూ, 5'7 ఎత్తు కలిగి . .A ar eting చేసి, ims ospital లో anager ar eting చేస్తున్న వరునికి 25–28 సం॥లోపు వయసూ, 5'4–5'5 ఎత్తు కలిగి . .A, . .A, .Sc, . ech, . ech చేసి హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న విశ్వాసియైన వధువు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెం. 9290510066, 08656–243172 **(SVV-F-612)**

3) 29 సం॥రాల వయసూ, 5'7$^{1/2}$" అడుగూ ఎత్తు కలిగి .S . చదివి మైక్రో సాఫ్ట్‌వేర్ (వాషింగ్‌టన్) ఉద్యోగం చేస్తున్న విశ్వాసియైన యువకునికి 26–27 సం॥లోపు వయసూ, 5'అడుగూ పైన ఎత్తు కలిగి, . .A, . ech, . ech or Doctor అయిన విశ్వాసియైన వధువు కావలెను. సంప్రదించవలసిన ఫోన్.నెం. 9533019998, 08674–246303 – **(SVV-F-613)**

**విశ్వాసూల కుటుంబాలలోని యువతీయువకులకు స్పందన వివాహవేదిక ఎంతగానో సహకరిస్తుంది. విశ్వాసులయిన తల్లిదండ్రులు, వధువు, వరుడు వివాహవేదికలో సభ్యులుగా చేరండి. మీకు అప్లికేషన్ పంపిస్తాము. దానిలో వివరాలన్నీ మాకు పంపటం వలన సరైన సంబంధాలు మీకు తెలియజేయటమే గాక ఈ యువతీయువకులందరికోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తాము.**

# ప్రార్థన వేదిక

1. కె.మేరీ - నెల్లూరు
చిట్టిబాబు ఉద్యోగం కోసం, వివాహము కోసం
2. వి.జీవరత్నం - నిడదవోలు
సంతానము కోసం
3. యమ్.రఘు - ఐరాగవరం
అమ్మ శాంతమ్మ, మా ఇంటివారి కోసం
4. జె.సరోజిని - రాజమండ్రి
చిన్న కుమారుని ఆరోగ్యం కోసం
5. యమ్.ప్రబావతి - ఆగిరిపల్లి
ఆరోగ్యం కోసం, బిడ్డల రక్షణ కోసం
6. ఎ.ఆశీర్వాదం - జి.ఉమ్మడివరం
చిన్న కుమారుని ఉద్యోగం, మా కుటుబం కోసం
7. ఆర్.వెంకయ్య - నెల్లూరు
ఆరోగ్యం కోసం
8. బి.డేవిడ్ - కర్నూలు
కుటుంబ క్షేమము, పిల్లల బవిష్యత్తు కోసం
9. ఆర్.స్టాన్లీ - రాజోలు
చేస్తున్న ఉద్యోగం కోసం, బిడ్డల చదువుల కోసం
10. పి.రాజు - తణుకు
ఆరోగ్యం, కుటుంబం కోసం
11. పి.జాన్ ప్రసాదు - విశాఖపట్నం
కుటుంబం కోసం
12. ఎ.లాజరు - విశాఖపట్నం
కుమారుని సంతానం కోసం
13. యు.గజ్జలయ్య - కనిగిరి
మోజెస్, ప్రసాదు ఉద్యోగం, ఎస్తేరు రాణి కోసం
14. పి.రవికుమార్ - నిడదవోలు
కుటుంబం కోసం
15. కె.కిరణ్ కుమార్ - చీరాల
ఉద్యోగం, నాన్నగారి ఆరోగ్యం కోసం
16. యన్.సత్యనారయణ - విశాఖపట్నం
సతీష్ ఉద్యోగం, మా కుటుంబం కోసం
17. కె.పద్మబాయమ్మ - కొవ్వూరు
కుటుంబం, ఆరోగ్యం, ఉద్యోగం కోసం
18. బ్రదర్.రాములు - న్యూ మోతి నగర్
సత్యమ్మ ఆరోగ్యం కోసం
19. జి.సౌజన్య - రాజమండ్రి
కుటుంబంలో సమాదానం, బర్త ఉద్యోగం కోసం
20. బ్రదర్.మోజెస్ - పాలకొల్లు
మనమరాలు శృతి క్షేమము కోసం
21. కె.ప్రేమరూతు - గుంటూరు
ఉద్యోగం, వివాహము కోసం
22. పి.యన్.జాసులున్ - హైదరాబాదు
కుటుంబం, సమస్యలనుండి విడుదల కోసం
23. శ్రీ డేవిడ్ బాలప్ప - గూటి
ఆరోగ్యం కోసం
24. జయమ్మ దినకర్ - రంగారెడ్డి జిల్లా
ఆరోగ్యం కోసం
25. జి.నాగేశ్వరమ్మ - సింగరాయకొండ
బర్త మారుమనసు కోసం
26. పి.కృష్ణారావు - చిలుకూరి పేట
కుటుంబం, కుమారుల చదువుల కోసం
27. పి.మేరీ - నరసాపురం
కంటి ఆపరేషన్ విజయవంతం కోసం
28. ఎ.పుష్పనాదారమ్మ - గుంటూరు
ఆరోగ్యం, ఆత్మీయత, మనమరాళ్ళ చదువు కోసం
29. డా.రత్నమ్మ - తాళ్ళూరు
కుటుంబం, అమ్మాయి వివాహం, చిన్న అబ్బాయి ఉద్యోగం కోసం
30. కె.రూతు - చీరాల
ఆరోగ్యం, కుటుంబం, రెండవ కుమార్తె వివాహం కోసం

# మెదడుకు మేత

**ఆదికాండము 3వ అధ్యాయము**

కూర్పు - పాస్టర్ పి.ప్రతాప్ కుమార్

గమనిక -
మెదడుకు మేత అనే ఈ శీర్షికలో వరుసగా ఆరు నెలలు పాల్గొని ఆరు నెలలు అన్నీ కరెక్టు రాసిన వారికి మంచి బహుమతులుంటాయి.

| | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | తొ | స | జూ | ను | డె | బ | వ | ర | తె | ల | లు | వా | ల | |
| | | చా | షం | లు | వృ | ఏ | షి | వా | బ | న | మం | లు | క | ద | ది | |
| | క | జా | ర్వ | పి | గిం | జా | ర | హో | దా | చి | ను | ఫ | పొ | ల | న | ము |
| | క్షే | చ | ర్య | ఇ | వే | చె | లి | యె | చె | లు | క | చ్చ | ద | గా | లు | ర్వ |
| | ర | స | ము | మా | గా | సె | ను | సె | తో | బ | గ | లి | వే | ను | బ | ద |
| మ | కె | ము | టె | ఆ | ట | ఆ | ల | రు | శ | గా | ఏ | దే | ను | రి | ప | స |
| ర్మ | రూ | గా | క్ష | ఆ | ది | ను | దే | వ | త | ల | వ | తె | ల | నై | షి | ము |
| ను | బు | ల | ర | వృ | డ్గ | కాం | డా | ఖ | క | కా | ర్చి | రొ | జ్వా | మ | శ | దా |
| రూ | ల | బు | క | కె | వ | రూ | డ | యె | తె | పు | చ | హో | డ్గ | వా | క | ఆ |
| నై | ను | న్ను | ను | ము | చె | జీ | డిం | ము | బ | ర | చ | ర్మ | ఖ | ర్వ | చ్చ | శీ |
| మ | ల | హి | జూ | దు | ర | చ్చ | ర | ర్వ | డె | జూ | మ్య | మై | పు | ది | డ | ది |
| ది | చె | న | మై | జు | మ్య | హో | కు | స | ను | అం | క్ష | ల | గం | న | ము | ను |
| మం | చి | మ | క్కా | డ్డ | తు | ల | ఆ | ని | హ | యె | చ్చు | బ | ద | తి | ల | వ |
| ఫ | చొ | ల | ట | ము | ల | వు | చా | ను | వ్వ | స | రి | వే | ము | ము | ను | పు |
| గా | ది | క్కా | ల | కా | గ | ము | లు | వ | క | వి | బ్బు | వే | ల | వి | దు | |
| | వాం | చు | యు | మో | ర్చి | స | పు | చ్చె | రు | గ | ద | ఫ | న | క | | |

1. ఆదికాండము
2. చర్మపు
3. సర్పము
4. దేవతలవలె
5. ఘుమలను
6. కెరూబులను
7. యెహోవా
8. ఏదేను
9. ఖడ్గజ్వాలను
10. కన్నులు
11. శపింపబడునది
12. హవ్వ
13. ఆదాము
14. దిగంబరివి
15. చావరు
16. కచ్చడములను
17. గర్భవేదన
18. చొక్కాయ
19. జీవవృక్షము
20. మంచిచెడ్డలను
21. తెరవబడెను
22. పంపివేసెను
23. వాంఛ
24. భూజంతువులు
25. ఆహారము
26. అంజూరపు
27. కడుపు
28. భార్యమాట
29. గచ్చపొదలు
30. చెమటకార్చి
31. తొడుగించెను

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరించబడవు.

2. పూర్తిచేసిన గ.ను.క. ను డిసెంబర్ 20లోపు, ఇతర రాష్ట్రాలవారు పత్రిక అందిన వారంలోగా మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపిన వారి పేరు.........................

## డిసెంబర్ గళ్ళ నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ⊗ | 3 | 4 | | ⊗ | |
| | ⊗ | | ⊗ | | ⊗ | | ⊗ | ⊗ | |
| | ⊗ | | | | 8 | ⊗ | | | |
| 10 | | | ⊗ | ⊗ | | ⊗ | ⊗ | ⊗ | |
| ⊗ | ⊗ | ⊗ | 11 | | | | | ⊗ | ⊗ |
| 12 | | | ⊗ | ⊗ | | ⊗ | ⊗ | 13 | |
| | ⊗ | ⊗ | 14 | | ⊗ | 1 | 1 | | ⊗ |
| | ⊗ | 1 | ⊗ | ⊗ | 18 | ⊗ | | ⊗ | 1 |
| ⊗ | 20 | | 21 | | | | | ⊗ | |
| 22 | | ⊗ | | ⊗ | | ⊗ | ⊗ | ⊗ | |

## అడ్డం:

1. మరియ యేసేపుకు - - - - చేయబడిన స్త్రీ.
3. గొర్రెల కాపరులు తమ - - - కాచుకొనుచుండగా ప్రభువు దూతవారి యొద్దకు వచ్చి నిలిచెను.
7. యెహోవా ఆత్మ మహనెదానులో అతని - - - - మొదలు పెట్టెను. (న్యాయాధిపతులు)
9. జెకర్యా నమ్మలేదు గనుక సంగతులు జరుగుదినము వరకు - - - యుందువని దూత అతనితో చెప్పింది.
10. యేసేపు తాత పేరు - - - . (లూకా వంశావళి)
11. నేను నా తండ్రి పనులమీద ఉండవలెనని - - - - - ! (యేసు)
12. నీవు - - - ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ.. (లూకా)
13. దెర్బే పట్టణస్థుడైన పౌలు సహకారి '- - యు'. (అ.కార్య.)
14. బాలయేసును చూచిన ప్రవక్త్రి '- -'
15. బాలుడైన యేసును చంపజూచిన రాజు - - -
20. ప్రభువు దూత కాపరులకు మహా - - - - - - - సువర్తమానము తెలియజేసింది.
22. కైసరు ఔగుస్తు వలన సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని - - ఆయెను.

## నిలువు:

1. శిశువు ఎదిగి, ఆత్మయందు బలముపొంది, ఇశ్రాయేలునకు - - - - గు దినమువరకు అరణ్యములో ఉండెను.
2. ఆయన వారితో కూడ బయలుదేరి - - - - నకు వచ్చి వారికి లోబడియుండెను.
4. దేవుని - - ఆయన(యేసు)మీద ఉండెను.
5. తమ బంధువులలోను - - - - వారిలోను యేసును ఆయన తల్లిదండ్రులు వెదుకుచుండిరి.
6. ప్రవక్త ద్వారా ప్రభువు సెలవిచ్చిన - - నెరవేర్చబడునట్లు హేరోదు మరణము వరకు (యేసు) అక్కడనుండెను.
8. నీ భార్యయైన ఎలీసబెతు నీకు - - - - కనును.
12. - - - లో వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టిలో పరుండబెట్టెను.
13. నిలువు 19లో ఉన్న గోత్రకర్త తల్లికి మొదటి కుమారుడు - - .
16. రామాలో... ఏడ్పును - - - ధ్వనియు కలిగెను.
17. డౌట్‌ఫుల్ డిసైపుల్ '- -' (అనుమానపు శిష్యుడు) (తుర్రిందులు)
18. నేడు రక్షకుడు మీ - - - పుట్టియున్నాడు.
19. ప్రవక్త్రయైన 'అన్న' యెక్క గోత్రం - - -
20. వానికి ఏ పేరు పెట్టగోరుచున్నావని వాని తండ్రికి - -లు చేసి అడిగిరి.
21. దావీదు మూడవ అన్న పేరు ' - - ' (1సమూయేలు)